RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 291 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం 04, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

- దాడిని నిలువరించేందుకు యత్నిస్తున్నాం
- కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో రాహుల్ ప్రసంగం



లండన్,మార్చి3(ప్రజామంటలు): భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి జరుగుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రజాస్వామ్యంపై దాడిని నిలువరించేందుకు తాము ప్రయత్నిస్తున్నామని కాంగ్రెస్ ఎంపీ పేర్కొన్నారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీలో శుక్రవారం ఉపన్యసించిన రాహుల్ ..మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య

మిగతా... 2లో

# ఢిల్లీకన్నా రాజ్‌భవనే దగ్గర

### సిఎస్ శాంతికుమారిపై గవర్నర్ పరోక్ష విమర్శలు

హైదరాబాద్,మార్చి3(ప్రజామంటలు): ప్రగతిభవన్, రాజ్‌భవన్ మధ్య సంబంధాలు రచ్చగా మారాయి. గవర్నర్ అండ్ గవర్నమెంట్ మధ్య ఏర్పడిన వివాదాలతో బిల్లులన్నీ ఆగిపోయాయి. దీంతో గవర్నర్ టార్గెట్‌గా అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది కేసీఆర్ సర్కార్.. కేసీఆర్ ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరగనుంది. ఈ క్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం, సీఎం తీరుపై విమర్శలు గుప్పించారు. బిల్లులు ఆమోదంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీకోర్టుకు వెళ్లడంపై.. పరోక్షంగా విమర్శలు చేశారు. ఢిల్లీ కంటే రాజ్‌భవన్ దగ్గరగా ఉందంటూ గవర్నర్ తమిళిసై గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎస్ శాంతికుమారిపై గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷ాజ్‌భవన్‌కు రావడానికి టైమ్ లేదా అంటూ గవర్నర్ సీఎస్ ను విమర్శించారు. ప్రొటోకాల్ పాటించరా..? ఢిల్లీ కంటే రాజ్‌భవన్ దగ్గరగా ఉందన్న విషయం గుర్తించుకోవాలని.. మరోసారి గుర్తుచేస్తున్నానంటూ పేర్కొన్నారు. సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన మీకు.. అధికారికంగా రాజ్‌భవన్‌ని సందర్శించడానికి టైం దొరకలేదు.. మర్యాదపూర్వకంగా



పిలిచినా మర్యాద లేదు అంటూ గవర్నర్ తమిళిసై అసహనం వ్యక్తం చేశారు. స్నేహపూర్వకంగా సందర్శించినా, మాట్లాడినా.. ఇంతకంటే సులువుగా బిల్లులు ఆమోదం జరిగేవి అంటూ తమిళిసై వివరించారు. స్నేహపూర్వక చర్చల ద్వారానే బిల్లులు ఆమోదం పొందుతాయని గవర్నర్ పేర్కొన్నారు.

మిగతా... 2లో



# కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్‌ఎస్‌కు ఓటేసినట్లే...

- మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే నోరెందుకు విప్పడం లేదో ప్రశ్నించు కవితమ్మ
- గెలిచే వారికే టిక్కట్లు- పార్టీ మాటే శిరోధార్యం
- ఎంఐఎం పరాన్న జీవుల పార్టీ... కేసీఆర్ ఎంగిలి మెతుకులకు ఆశపడే పార్టీ
- ఓవైసీకి దమ్ముంటే 119 స్థానాల్లో పోటీ చేయాలి
- ముస్లిం మహిళలంతా బీజేపీవైపే...
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్

జగిత్యాల మార్చి 03 (ప్రజా మంటలు): మహిళా బిల్లు విషయంలో కేసీఆర్ బిడ్డ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తానని చెప్పడం చూస్తే నవ్వొస్తుందని, "జంతర్ మంతర్ దగ్గర తరువాత ధర్నా చేయ్... ముందు మీ పార్టీపదవుల్లో. అధికారంలో ఎంత మంది మహిళలకు చోటు ఇచ్చారో చెప్పమనని ముఖ్యమంత్రి కెసిఆర్ ను నిలదీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించారు.

బండి సంజయ్ జగిత్యాలకు వాచీ, నిన్ననే పార్టీలో చేరిన మాజీ మున్సి పాల్ ఛైర్మన్ బోగ శ్రావణి ఇంటికి వెళ్ళి అభినందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, మెడికో ప్రీతినాయక్ చనిపోతే, నిర్మల్ లో బాలికపై మీ పార్టీ నేతే అత్యాచారం చేస్తే కనీసం మీ అయ్య స్పందించరు. గంటకో లైంగిక వేధింపు, పూటకో

మిగతా... 2లో

# రెండోరోజూ బిఆర్ఎస్ ధర్నాలు

- గ్యాస్ ధరల పెంపు మండిపడ్డ నేతలు
- తక్షణమే మోడీ గద్దె దిగాలని నేతల డిమాండ్
- ఖమ్మంలో మంత్రి పువ్వాడ, సికింద్రాబాద్‌లో తలసాని ధర్నాలు

హైదరాబాద్,మార్చి3(ప్రజామంటలు): గ్యాస్ ధరలపై బిఆర్ఎస ఆధ్వర్యంలో రెండోరోజూ నిరసనలు కొనసాగాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు చేపట్టారు. సిలిండర్లతో ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. మోడీ డైన్ డౌన్ నినాదాలను మార్మోగించారు. గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా ఖమ్మం ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించాయి. మంత్రి పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు నల్లజెండాలు, ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తంచేశారు. కట్టెల మోపులు నెత్తినపెట్టుకుని మహిళలు ధర్నాలో పాల్గొన్నారు.రాష్ట్ర రాజధానిలో కూడా ఆందోళనలు మిన్నంటాయి. హైదరాబాద్ ఫిలింనగర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. ధర్నాలో మహిళలు భారీగా పాల్గొన్నారు. గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లిలోని ఎల్లమ్మబండలో ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మోదీ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి, విప్ ఆరెకపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, ఐడీపీఎల్ చౌరస్తాలో రెండో రోజుప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి .నల్లగొండ క్లాక్ టవర్ లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మహా ధర్నాను ప్రారంభించారు. కుమ్రంభీం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప, జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, పలు మండలాల ఎంపీపీ, జడ్పీటీసీలు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు



తగ్గించాలని డిమాండ్ చేస్తూ గ్యాస్ సిలిండర్లతో మహా ధర్నా నిరసన కార్యక్రమం.. చేపట్టారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ధరలను అదుపుచేయడంలో విఫలమైన ప్రధాని మోదీ ప్రభుత్వం వెంటనే గ్దదె దిగాలని డిమాండ్ చేశారు.
నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ

మిగతా... 2లో

## హాథ్ సే హాథ్ జోడోలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ప్రజల నీరాజనం

జగిత్యాల మార్చి 03 (ప్రజా మంటలు): జగిత్యాల జిల్లా కేంద్రంలోని నటరాజ టాకీస్ చౌరస్తా నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభించారు. 10 వార్డు నుండి,23,24,25 వార్డుల మీదుగా 39 వార్డు వరకు జో డో యాత్ర కొనసాగింది. వందలాది మంది కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ, పాదయాత్రలో పాల్గొన్నారు. జీవన్ రెడ్డి చిరు నవ్వుతో ప్రజలను పలుకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. మహిళలు వృద్దులు,విద్యార్థుల సమస్యలు తెల్సుకుంటూ ఆప్యాయంగా



పలుకరిస్తూ ముందుకు సాగారు. ప్రజల కష్టాలు తీర్చే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని భరోసా ఇస్తూ యాత్ర కొనసాగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, ప్రజలను చైతన్య పరిచారు. కాంగ్రెస్ పార్టీ జెండాలను అవిష్కరించారు. లింగం పేట లో జరిగిన సమావేశంలో కొంత మండి ఇతర పార్టీలకు చెందిన స్థానిక యువకులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరగా కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీ లోకి ఆహ్వానించారు.



## బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రీతికి నివాళులు

జగిత్యాల మార్చి 03 (ప్రజా మంటలు): జగిత్యాల పట్టణ బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ ప్రీతి హత్యను నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ డా. శ్రావణి-ప్రవీణ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింది అనసూయ, జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి, పట్టణ మహిళ మోర్చా అధ్యక్షురాలు మమత, మరియు మహిళా మోర్చా నాయకురాలు సునంద, అరవ లక్ష్మి, గంగ దేవత మధురిమ, పుష్ప, లక్ష్మి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్ ,రురల్ మండల అధ్యక్షులు నలువల తిరుపతి, రాయికల్ పట్టణ అధ్యక్షులు ధర్మపురి బిజెపి కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.



## సోనియాకు అస్వస్థత..

- ఆస్పత్రికి తరలింపు

న్యూఢిల్లీ,మార్చి3(ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. శ్వాస సంబంధిత వ్యాధితో ఆమె బాధపడుతున్నారు. దీంతో ఆమెను ఢిల్లీలోని గంగా రామ్ హాస్పిటల్లో చేర్పించారు. బ్రాంకైటీస్ వ్యాధికి సోనియా చికిత్స తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఆమె హాస్పిటల్‌లో చేరడం ఇది రెండవసారి. జనవరిలో కూడా శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్‌తో ఆమె బాధపడ్డారు. కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో కూడా పలుమార్లు ఆమె చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

## సిద్దిపేటకు మంచిపేరు తేవాలి

### ఉద్యోగార్థులకు మెటీరియల్ అందచేసిన హరీష్ రావు

సిద్దిపేట,మార్చి3(ప్రజామంటలు): ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న ఉద్యోగార్థులు బాగా కష్టపడి చదివి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కోరారు. పోలీసు ఉద్యోగాల కోసం ప్రిపేరవుతున్న అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను సిద్దిపేట సీపీ

మిగతా... 2లో



## ప్రజానాడి




## గుండె కోతను మిగులుస్తున్న ర్యాగింగ్ భూతం

- సి హెచ్ ప్రతాప్

హైదరాబాద్ మార్చ్ 03 (ప్రజా మంటలు): సరస్వతీ నిలయాలుగా పేరొందిన మన విద్యా సంస్థల్లో ర్యాగింగ్ భూతం తిరిగి జడలు విప్పి విజృంభించడం దురదృష్టకరం. కొద్దిపాటి వినోదం కోసం ప్రారంభమై ఒక సాంప్రదాయంగా మారిన ర్యాగింగ్ వినోదపు హద్దుల్ని దాటి ప్రమాదకర స్థాయికి చేరడమే కాకుండా, ఇందులో



కులం, మతం, వర్ణం, ప్రాంతీయ బేధాలు కూడా చొరబడడం అత్యంత దురదృష్టకరం. డ్మిషన్ సమయంలో ర్యాగింగుకు పాల్పడబోమంటూ విద్యార్థుల నుంచి తీసుకుంటున్న ప్రమాణ పత్రాలు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు ఎందుకూ పనికి రావడం లేదన్న విషయం ఇటీవల పెచ్చు పెరుగుతున్న షూటింగ్ ఉదంతాల బట్టి తెలుస్తోంది.
ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్

మిగతా... 2లో




# విశాఖ నుంచే పాలన చేయబోతున్నా...

- ఎపిలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం
- పరిపాలనా రాజధాని విశాఖపట్టణమే
- గ్లోబల్ సమ్మిట్ వేదికగా సిఎం జగన్ స్పష్టీకరణ
- పారిశ్రామిక దిగ్గజాలతో కలిసి సమ్మిట్‌కు జ్యోతి ప్రజ్వలన

విశాఖపట్టణం,మార్చి3(ప్రజామంటలు): ఆంధ్రప్రదేశ్ పరిపాలనా రాజధాని విశాఖపట్టణమేనని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ వేదికగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మరోసారి స్పష్టం చేశారు. త్వరలో తాను కూడా విశాఖకే షిఫ్ట్ అవుతానని, ఇక్కడి నుంచే పాలన సాగిస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగాయని జగన్ చెప్పారు. ఏపీలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. భౌగోళికంగా పరిశ్రమలకు ఏపీ అనుకూలం. రాష్ట్రంలో సులువైన పారిశ్రామిక విధానం ఉంది. క్రియాశీలక ప్రభుత్వం ఉంది. విశాఖ త్వరలోనే పరిపాలనా రాజధాని కాబోతోంది. నేను కూడా విశాఖ నుంచే పాలన చేయ బోతున్నా. త్వరలోనే ఇది సాకారమవుతుందని వివరించారు. ఎపీ కీలక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చినట్లు జగన్ చెప్పారు.

దేశ ప్రగతిలో రాష్ట్రం ఎంతో కీలకంగా మారిందని తెలిపారు. ఇక్కడ నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. ఏపీలో రూ.13 లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు 340 ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు వచ్చినట్లు సీఎం జగన్ వెల్లడించారు. తద్వారా 20 కీలక రంగాల్లో 6 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని సీఎం తెలిపారు. దేశంలో అత్యధిక సముద్రతీర ప్రాంతం ఉందని జగన్ చెప్పారు. ఆరు ఓడ రేవులు రాష్ట్రమంతటా విస్తరించి ఉన్నాయని.. మరో 4 కొత్త పోర్టులు రాబోతున్నాయని

మిగతా... 2లో

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

**(మొదటి పేజీ తరువాయి)**
పరిరక్షణకు అవసరమైన వ్యవస్థలు నిర్బంధానికి లోనవుతున్నాయని వ్యాఖ్యానిం చారు. తనపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్ వాడుతోందని అన్నారు. 21వ శతాబ్దంలో బోధనలు అనే అంశంపై వర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. విపక్ష నేతలపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్‌ను వినియోగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన ఫోన్‌పైనా పెగాసస్‌తో నిఘా పెట్టారని వివరించారు. తనతో సహా విపక్ష నేతలపై ఫోన్లపై నిఘా పెట్టారని, తాను ఫోన్‌లో మాట్లాడేసమయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు.
మీడియా, న్యాయవ్యవస్థను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని మైనారిటీలు, దళితులు, గిరిజనులపై దాడులతో చెలరేగుతూ అసమ్మతిని అణిచివేస్తోందని దుయ్యబట్టారు. వారం రోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ బిగ్ డేటా, ప్రజాస్వామ్యం, భారత్ -చైనా సంబంధాలపై జరిగే పలు సెషన్స్‌లో పాల్గొంటారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ బ్రిటన్ చాప్టర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపడంతో పాటు వారాంతంలో లండన్‌లో జరిగే భారత సంతతికి చెందిన వారితో సమావేశమవుతారు.

## సిద్దిపేటకు మంచిపేరు తేవాలి

**(మొదటి పేజీ తరువాయి)**
శ్వేతతో కలిసి మంత్రి హరీశ్‌రావు అందజేశారు. సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని కోచింగ్ సెంటర్లలో ఇస్తున్న మెటీరీయల్‌నే సిద్దిపేటలోనూ అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగార్థులుగా మీ ఆత్మ విశ్వాసాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉంది. మీరంతా ఎంతో కష్టపడి ప్రిలిమ్స్, ఫిజికల్ ఈవెంట్స్ క్లియర్ చేసుకుని మెయిన్స్ సిద్ధపడుతున్నందుకు అందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ కానిస్టేబుల్ పోలీస్ శిక్షణకు వచ్చి ఇప్పటి వరకు ప్రిలిమ్స్, ఫిజికల్ టెస్ట్ క్లియర్ చేసి మీరు మెయిన్స్ ప్రిపేర్ అవుతున్న దరిమిలా మీకు శిక్షణ ఇవ్వబడుతున్నదని మంత్రి తెలిపారు. ఫిజికల్ ట్రైనింగ్ కోసం కూడా మంచి పౌష్టికాహారం పాలు, గుడ్లను అందించినట్లు మంత్రి గుర్తు చేశారు. ఈ శిక్షణకు సహకారం అందిస్తున్న పోలీసు శాఖకు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లంచం కేసులో కర్ణాటక బిజెపి ఎమ్మెల్యే కుమారుడు

**నోట్ల కట్టలతో పట్టుబడ్డ అధికార పార్టీ నేత తనయుడు**

**బెంగళూరు,మార్చి3(ప్రజామంటలు):** లంచం కేసులోకర్ణాటక బిజెపి ఎమ్మెల్యే కుమారుడు పట్టుబడ్డాడు. ఆయన నివాసం నుండి ఇప్పటివరకు రూ.6 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. బిజెపి ఎమ్మెల్యే మాదల్ విరూపాక్షప్ప కుమారుడు ప్రశాంత్ మాదల్ నివాసంలో జరిపిన సోదాల్లో భారీగా నగదు పట్టిబడినట్లు కర్ణాటకకు చెందిన లోకాయుక్త అవినీతి నిరోధక విభాగం తెలిపారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రముఖ బ్రాండ్ మైసూర్ శాండిల్ సోప్‌లను తయారు చేసే కర్ణాటక సోప్స్ అండ్ డిట్జర్గ÷ంట్స్ లిమిటెడ్ (కెఎస్‌డిఎల్)కి మాదల్ విరూపాక్షప్ప చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన కుమారుడు బెంగళూరు నీటి సరఫరా మరియు మురుగు నీటి బోర్డు (బిడబ్ల్యుఎస్-ఎస్‌బి)లో చీఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. గురువారం కెఎస్‌డిఎల్ ఆఫీసులో ప్రశాంత్ మాదల్ రూ. 40 లక్షలు లంచం తీసుకుంటూ అధికారులకు రెడ్‌హ్యాండ్‌గా పట్టుబడిన సంగతి తెలిసిందే. దీంతో అధికారులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆఫీసులో సుమారు మూడు బ్యాగుల నగదు (రూ.1.7 కోట్లు) గుర్తించామని.. వాటిని స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. సబ్బులు, ఇతర డిట్జర్గంట్లు తయారీకి అవసరమైన ముడిసరుకు కోసం కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ప్రశాంత్ మాదల్ లంచం అడిగినట్లు పిర్యాదు అందిందని లోకాయుక్త అధికారులు తెలిపారు.

## కర్ణాటకలో త్వరలో ఐఫోన్లు తయారీ

**బెంగుళూరులో ఐఫోన్ తయారీ ప్లాంట్**

**బెంగళూరు,మార్చి3(ప్రజామంటలు):** కర్ణాటకలో త్వరలో ఐఫోన్లు తయారు కానున్నాయి. యాపిల్ కంపెనీకి చెందిన ఫాక్స్ కాన్ సంస్థ బెంగుళూరులో ఐఫోన్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఫాక్స్ కాన్ ఫ్యాక్టరీ కోసం కర్ణాటక ప్రభుత్వం బెంగుళూరు ఎయిర్ పోర్టుకు దగ్గరలో 300 ఎకరాలు



కేటాయించించింది. ఈ ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తే వరల్డ్‌లోనే అతిపెద్ద ఐఫోన్ తయారీ క్యాంపస్‌లలో ఒకటిగా బెంగుళూరు క్యాంపస్ చోటు దక్కించుకోనుంది. 700 మిలియన్ డాలర్లతో ఫాక్స్ కాన్ సంస్థ ఈ కొత్త ఎలాంట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ఎలాంట్ ద్వారా దాదాపు లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇందులో భాగంగా ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూతో కూడిన 17 మంది సభ్యుల ప్రతినిధి బృందం.... బెంగళూరు శివారులోని క్యాంపస్‌ను సందర్శించింది. భారత్‌లో ఫాక్స్ కాన్ సంస్థ ఇప్పటికే తమిళనాడు లోని ప్లాంట్‌లో కొత్త జనరేషన్ ఐఫోన్లు తయారు చేస్తోంది. తాజాగా బెంగుళూరులోనూ ఫాక్స్ కాన్ ఎలాంట్ ఏర్పాటు కానుంది. ఫాక్స్ కాన్ కు అమెరికా, చైనా, జపాన్ సహా ప్రపంచవ్యాప్తంగా 24 దేశాల్లో 173 క్యాంపస్‌లు ఉన్నాయి.

## 5న ఢిల్లీకి ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,మార్చి3(ప్రజామంటలు):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 5న ఢిల్లీకి వెళ్లనున్నారు. బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ వుమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో కవిత పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఎంపీలు జయంత్ చౌదరీ, సంజయ్ సింగ్, హాకీ ఇండియా ప్రెసిడెంట్, మాజీ ఎంపీ దిలీప్ టిర్కే హాజరవుతారు. బీబీసీ ఇండియన్ స్పోర్ట్స్ వుమన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను, రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, షట్లర్ పీవీ సింధు, బాక్సర్ నిఖత్ జరీన్ నామినేట్ అయ్యారు.



# కాంగ్రెస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్‌కు ఓటేసినట్లే...

(మొదటి పేజీ తరువాయి)
అత్యాచారం, రోజుకో హత్య జరుగుతుంటే ఎందుకు నోరు విప్పడనం లేదని ప్రశ్నించారు.

**పార్టీలో అసంతృప్తులపై బండి సంజయ్**

జిల్లాలో నేతల మధ్య సమన్వయ లోపం ఉందనే ప్రశ్నకు స్పందిస్తూ..."పార్టీలో నేతలు పెరుగుతున్నప్పుడు... అక్కడక్కడా చిన్న చిన్న ఇబ్బందులుంటాయి. దీనిపై పెద్దగా మాట్లాడాల్సిందేమీ లేదు. గెలిచే అభ్యర్థి ఎవరు? కష్టపడి పనిచేస్తున్నదెవరనే అంశంపై జాతీయ నాయకత్వం సర్వేలు చేయిస్తుంది. గెలిచే వాళ్లకు టిక్కెట్లిస్తారు? అందరూ శిరసావహించాల్సిందే. దీనిగురించి బాధపడాల్సిన అవసరం లేదు."అని సంజయ్ బదులిచ్చారు. ఆయన జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, శ్రావణిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇందులో, నేషనల్ క్రైమ్ బ్యూర్ రికార్డ్స్ ప్రకారం తెలంగాణలో నేరాల సంఖ్య 17 శాతం పెరిగింది. హత్యలు, అత్యాచారా లకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణగా మారింది. హత్యలు, అత్యాచారాలు చేసేటోళ్లలో ఎక్కువ మంది బీఆర్ఎసోళ్లే. ఎవరైనా ఇతరులు అత్యాచారాలు చేసి బీఆర్ఎస్‌లో చేరితే వాళ్ల కేసులు మాఫీ చేస్తున్నరు. పైగా అత్యా చారాలు, హత్యలు చేసేటోళ్లను హీరోలుగా చిత్రీకరిస్తున్నరని అన్నారు.

**ప్రైవేట్ కాలేజీల ఆగడాలను అడ్డుకొంటాం**

నిన్న నార్సింగిలో చైతన్య కాలేజీ విద్యార్థి సాత్విక్ ను చిత్రహింసలు పెట్టి చంపితే బయటకు చెప్పొద్దని సాత్విక్ దోస్తులను భయపెట్టి బెదిరించే ప్రయత్నం చేస్తున్నరని నాకు తెలిసింది. ఒకవేళ అదే నిజమైతే ఆ కాలేజీకి వచ్చి ఆ నిర్వాహకులను గుంజకొచ్చి మావాళ్లు తంతరు. మా యువ మోర్చా నేతలు రడీగా ఉన్నరు..సాత్విక్ దోస్తులెవరూ భయపడకండి. మేం మీకు అండగా ఉంటామని బండి సంజయ్ కుటుంభానికి హామీ ఇచ్చారు. బీజేపీ-బీఆరేస్ ఒక్కటేనని కాంగ్రెస్ నేతలు చెప్పడం పెద్ద జోక్. బీఆర్ఎస్ -కాంగ్రెస్ ఒక్కటేనని ఆ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డే ఢిల్లీ వేదికగా స్వయంగా చెప్పిండు కదా. ఎన్నికల తరువాత అధికారం పంచుకుందామని ఆ రెండు పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరిందని కూడా చెప్పిండు. టీఆర్ఎస్- కాంగ్రెస్ ఎన్నికల స్ట్రాటజిస్టు కూడా ఒక్కరే కదా.



అయినా ప్రజలను దారి మళ్లించేందుకు బీజేపీని బదనాం చేయడమే పనిగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు ఓటేసినట్లేనని ప్రజలు కూడా భావిస్తున్నరు.

**ముస్లిం మహిళలంతా మా వైపే**

బీజేపీ అంతు చూస్తామని ఒవైసీ చెప్పడం హాస్యాస్పదం. ఎంఐఎం పరాన్నజీవుల పార్టీ. సీఎం విసిరే ఎంగిలి బతుకులకు ఆశపడే పార్టీ. ఒవైసీ బ్రదర్స్ నిజంగా మనుషులైతే.. కేసీఆర్ మోచేతి నీళ్లు తాగడం లేదని అనుకుంటే... దమ్ముంటే తెలంగాణలోని 119 స్థానాల్లో పోటీ చేయాలి. డిపాజిట్లు రాకుండా చేసి చూపిస్తాం. మాకోసం మోదీగారు ఆలోచిస్తున్నారని ముస్లిం మహిళలంతా భావిస్తున్నారు కాబట్టే నిన్న మూడు రాష్ట్రాల్లో గెలిచాం. ఇయాళ దేశంలోని 18 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది.

# రెండోరోజూ బిఆర్ఎస్ ధర్నాలు

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటు న్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు



రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ధర్నాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా, ఆందోళన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకే గ్యాస్ ధరలు పెంచారని విమర్శించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. 2024లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు. కంటోన్మెంట్‌లోని ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు ఆర్మీ హాస్పిటల్‌లోకి అనుమతించడంలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మంజూరయిందని చెప్పారు. కంటోన్మెంట్‌లో గతంలో 15 రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరిగేదని, నేడు ప్రతినిత్యం నీరు



అందుబాటులో ఉన్నదని చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేసేందుకే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిందన్నారు.కేంద్ర బీజేపీ ప్రభ్యత్వం పేద, మధ్య తరగతి ప్రజల ఉసురు పోసుకుంటోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. వంట గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సికింద్రాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నా, ఆందోళనలో ఆయన పాల్గొన్నారు. కంటోన్మెంట్‌లో గతంలో 15 రోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరిగేది.. కానీ నేడు ప్రతినిత్యం సరఫరా జరుగుతుందన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేసేందుకే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందన్నారు.

# గుండె కోతను మిగులుస్తున్న ర్యాగింగ్ భూతం

**(మొదటి పేజీ తరువాయి)**
విద్యావిధానం, పెరుగుతున్న విలాసాలు, సరదాలు, విద్యాసంస్థల యాజమాన్య నిర్లక్ష్యం, సినిమాలు, క్లబ్బు, పబ్బు సంస్కృతి కలిపి ఎంతో విశాలంగా ఆలోచించాల్సిన యువతను చెడు వైపునకు నెట్టేస్తున్నాయి. చదువులో పోటీ, ర్యాంకుల రేసులో వెనుకబడిన విద్యార్థులపై కార్పొరేట్ విద్యాసంస్థల అధ్యాపకుల విపరీతమైన ఒత్తిడి కూడా కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలకు కారణమవుతుంది. ఫలితంగా విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురికావడం, ఇంకొంతమంది నిరాశా నిస్పృహలకు లోనుకావడం జరుగుతోంది. అదే బలవన్మరణాలకు దారితీస్తోంది. పి జి వైద్య విద్యార్థిని ప్రీతిని సైఫ్ వేధించినది నిజమేనని యాంటీ ర్యాగింగ్ కమిటీ తాజాగా నిర్ధారించింది. సైఫ్ పై ర్యాగింగ్ చట్టం ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.
పోలీసులు కూడా సైఫ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అయితే ఈ చర్యలు ప్రీతి నుండి ఫిర్యాదు అందినప్పుడే చేసి ఉంటే నేడు ప్రీతి బతికి ఉండేది కదా! ఇప్పటికైనా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వాలు వేగంగా తగు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఈ ఘటనలు తెలియజేస్తున్నాయి.
గతంలో రాఘవన్ కమిటీ సిఫార్సు ల ప్రకారం పాఠశాల విద్య దశలో పిల్లలకు నైతిక విలువలు అలవరచకపోవడం వలనే సమాజంలో ఇటువంటి వికృత చేష్టలు జరుగుతున్నాయి. షూటింగ్ వంటి అమానవీయ ఘటనలను నిరోధించేందుకు ప్రభుత్వం ఆంటీ రాగింగ్ చట్టం తీసుకువచ్చినా క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదన్న విషయం తాజా ఘటనల వలన తెలుస్తోంది. ర్యాగింగ్ మూలాలపై దృష్టిపెట్టి అన్ని అంచెల్లోనూ దిద్దుబాటు చర్యలు చేపట్టనంత వరకు ఇటువంటి వికృత చేష్టలు జరుగుతునే వుంటాయి.

# విశాఖ నుంచే.. పాలన చేయబోతున్నా...

**(మొదటి పేజీ తరువాయి)**
వెల్లడించారు. పోర్టులకు సమీపంలో పుష్కలంగా భూములున్నాయని తెలిపారు. సహజ వనరులతో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతోందని జగన్ తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతకు ఏపీలో కొదవలేదన్నారు. పెట్టుబడులకే కాదు ప్రకృతి అందాలకు కూడా విశాఖ



నగరం నెలవని వ్యాఖ్యానించారు.
శాఖ : 'అడ్వాంటేజ్ ఎపి' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో శుక్ర, శని వారాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్' విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో శుక్రవారం ప్రారంభమైంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని అధికారవర్గాలు భావిస్తున్నాయి. 25 దేశాల నుంచి సుమారు ఎనిమిది వేల మంది అతిథులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ముఖేష్ అంబానీ, కుమార మంగళం బిర్లా, కరణ్ అదానీ, సంజీవ్ బజాజ్, అర్జున్ ఒబెరారు, సజ్జన్ జిందాల్, నవీన్ జిందాల్, మార్టిన్ ఎబర్ హార్డ్డ్, హరిమోహన్ బంగూర్, సజ్జన్ భజాంకా వంటి 30కి పైగా కార్పొరేట్ దిగ్గజ ప్రముఖులు రెండు రోజుల సదస్సులో పాల్గంటున్నారు. రాబోయే రెండేళ్లలో ఈ సమ్మిట్ ద్వారా ఐదు లక్షల మంది ఐటి, హెల్త్ కేర్, డిజిటల్ మార్కెటింగ్ నిపుణులు రాష్ట్రంలో అందుబాటులోకి రానున్నారని ప్రభుత్వం చెబుతోంది. ముందుగా సదస్సుకు విచ్చేసిన ఆహుతులకు సాంప్రదాయ




నృత్యరూపకాలతో కళాకారులు స్వాగతం పలికారు. పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి ఎంపి విజయసాయిరెడ్డి, మంత్రులు గుడివాడ అమర్నాథ్, విడదల రజినీ స్వాగతం పలికారు. పారిశ్రామిక దిగ్గజాలు జిఐఎస్‌కు చేరుకున్నాయి.
లేజర్ షో చూపరులను అలరించింది. తొలుత రాష్ట్ర గీతం 'మా తెలుగు తల్లికి' ఆలాపన చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన సిఎం జగన్ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రసంగించారు. తరువాత మంత్రి బుగ్గన ప్రసంగించారు.



# తెలంగాణలో బిజెపికి స్థానం లేదు

**వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో రేవంత్**

**కరీంనగర్,మార్చి3(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వ పాలనలో మార్పు లక్ష్యంగా తన యాత్ర ఫర్ చేంజ్ సాగుతోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. 19 రోజులుగా సాగుతున్న తన యాత్రలో ప్రజలు అనేక సమస్యలు తన దృష్టికి తెస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి స్థానం లేదని.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగుతోంది. మల్లాపూర్?లో ఉన్న రేవంత్ రెడ్డి.. అక్కడి స్థానికులు, చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చిరు వ్యాపారులు తమకు బ్యాంకు నుంచి రావాల్సిన రుణాలు రావడం లేదని రేవంత్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. తమ బిడ్డలను పీజీ చదివించినా ఇంతవరకు ఉద్యోగాలు రాలేదని కొందరు రేవంత్ వద్ద వాపోయారు. ఈసారి మహిళా శక్తిని చాటి ప్రభు త్వానికి బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన హామీ ఇచ్చారు.
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపటిన పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వేలాది మంది కార్యకర్తలు ఆయనతో కలిసి నడిచారు. గ్రామగ్రామాన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ వైఖరిని ఎండగట్టారు. తప్పకుండా అధికారంలోకి వస్తామని, ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ప్రజలకు భరోసాను ఇచ్చారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై విరుచకపడ్డారు. పలుమార్లు స్థానిక అంశాలను తీసుకొని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతున్న సేపు యువకులు ఈలలు, చప్పట్లతో కేరింతలు కొట్టారు. ఎంపీ బండి సంజయ్‌కి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. కొన్ని రోజులుగా నాయకులు, కార్యకర్తలు స్తబ్దతగా ఉన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో పెళ్లి అయిన నిర్వాసిత యువతలకు పరిహారం ఇవ్వకుంటే వారి ఉసురు తగులుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను వివరించారు.

# భారత నిర్మాణంలో ఎపి కీలక భూమిక

**అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం**
**పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ వెల్లడి**

**విశాఖపట్టణం,మార్చి3(ప్రజామంటలు):** నూతన భారతదేశ నిర్మాణంలో ఏపీ రాష్ట్రం కీలక పాత్ర పోషించ నుందని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ అన్నారు. శాఖపట్టణంలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రిలయన్స్ సంస్థల అధినేత ముఖేష్ అంబానీ ప్రసంగించారు. విశాఖపట్టణంలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో భాగస్వామ్యమైనందుకు తనకు చాలా సంతోషంగా ఉందని.. రిలయన్స్ సంస్థలో మేనేజర్లుగా పనిచేసేవారిలో ఎందరో ఏపీ రాష్ట్రానికి చెందినవారున్నారని అన్నారు. తిరుపతి, విశాఖపట్టణం వంటి పట్టణాలతో పాటు అనేక సహజ వనరులున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ముఖేష్ అంబానీ తెలిపారు. పలువురు అంతర్జాతీయ స్థాయి నిపుణులు ఏపీకి చెందినవారున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు.
భారతదేశానికి ఏపీ ఎంతో ముఖ్యమని రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ పేర్కొన్నారు. రాష్ట్రంలో 5జీ నెట్‌వర్క్ 90శాతం కవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని జిఎంఆర్ గ్రంధి మల్లికార్జున రావు తెలిపారు. ఇందుకు అనేక గణాంకాలు ఉదాహరణగా ఉన్నాయన్నారు. హైదరాబాద్లోని అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మిస్తామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ద్వారా లక్ష ఉద్యోగాలు అందించే అవకాశం కలుగుతుందని తెలిపారు. సొంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపనకు తరలిరావాలని జీఎంఆర్ సైతం పిలుపునిస్తుందన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో మరో 5000 కోట్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నట్లు శ్రీ



సిమెంట్స్.. మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ బంగూర్ తెలిపారు. కొత్త పెట్టుబడి ద్వారా 5000 మందికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా 1000 కోట్ల సహకారం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో విద్యపై ఎక్కువ ఖర్చు చేస్తోందని బివిఆర్ మోహన్ రెడ్డి అన్నారు. 1.12 లక్షల కోట్ల ను విద్యారంగం పై జగన్ మోహన్ రెడ్డి వెచ్చించడం జగన్ దూరదృష్టికి నిదర్శనం అననారు. ఆంధ్ర ప్రదేశ్ దేశానికి నాలెడ్జ్ క్యాపిటల్ అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. విశాఖలో సాంకేతిక రంగంలో రెండంకెల వృద్ధి ని సాధిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్య రంగంలో ఏపీ సర్కార్ కృషి అభినందనీయమనిఅపోలో హాస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి అన్నారు. ఏపీ సర్కార్‌తో అపోలో భాగస్వామిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ఆవిష్కర్త వైఎస్సార్ సేవలను ప్రీతారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 33 శాతం మహిళలకు సీట్లు ఎందుకు ఇవ్వలేదు..?

**కవిత దీక్ష ప్రకటనపై మండిపడ్డ షర్మిల**

**హైదరాబాద్,మార్చి3(ప్రజామంటలు):** రాష్ట్రంలో రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా మహిళలకు 33 సీట్లు ఎందుకు కేటాయించలేదని ఎమ్మెల్సీ కవితను వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడంలో కేసీఆర్ కు అడ్డంకేంటని ప్రశ్నించారు. కేబినెట్ లో పట్టుమని ఇద్దరే మంత్రులు ఉన్నారని..ఇదేనా మహిళలపై మీకున్న ప్రేమ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.
ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అంటూ కవిత కొత్త రాగం ఎంచుకుందని ఆరోపించారు. బంగారం పోయిందని దొంగలే ధర్నా చేసినట్లుందని విమర్శించారు. బతుకమ్మ ఆడుతూ లిక్కర్ స్కామ్‌కు పాల్పడిన కవిత మహిళలకే తలవంపు తెచ్చారని అన్నారు.



## సిలిండర్ ధరలు పెంచడం దారుణం

**సికింద్రాబాద్ మార్చి 03 ( ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం దారుణమని, వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావునగర్ పార్కు ఎదుట డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. సామాన్యులు వాడుకునే వంటగ్యాస్ ధరలను ఒక్కో సిలండర్ కు ఏకంగా ఒకేసారి రూ 50 పెంచడం అన్యాయమన్నారు. బీజేపీ సర్కార్ లో పేద, మద్య తరగతి ప్రజలు బతకడం కష్టంగా మారుతోందని బీఆర్ఎస్ డివిజన్ నాయకులు పేర్కొన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా కార్యక్రమంలో పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు, నాయకులు ముక్క శ్రీనివాస్, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, హరిచారి, అనిత, నిమ్మ నాగలక్ష్మీ, ఏసూరి మహేశ్, అంబికా ముదిరాజ్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు

**సైదాపూర్, మార్చి 03 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బండారి గట్టయ్య (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా నమిండ్ల రాజేశ్వరరావు (వార్త), ప్రధాన కార్యదర్శిగా అనగోని తిరుపతి (నమస్తే తెలంగాణ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా మొలుగూరి తిరుపతి (దిశ) జాయింట్ సెక్రటరీగా తిప్పారపు రఘుపతి (ప్రజా జ్యోతి) కార్యవర్గ సభ్యులుగా బొద్దుల తిరుపతి (ఇప్పుడు న్యూస్) వీరగోని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో



జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సృజన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ సారాబుడ్ల రాజిరెడ్డి, సాయి మాజీ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగమూర్తి సైదాపూర్ మండల విలేకరులు ఉన్నారు.

### టిడిపి నాయకులు
## రామిని హరీష్ పుట్టిన రోజు
### జనగామలో మహా అన్నదానం

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** జనగామ తెలుగుదేశం పార్టీ జనగామ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో జనగామ నియోజక వర్గ ఇంచార్జీ రామిని హరీష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని



ఆర్టీసీ చౌరస్తా లో మహా అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమములో పరకాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... కరోనా కష్ట కాలములో జనగామ జిల్లా ప్రజలకు ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చెయ్యడం, ఫ్రీజర్ బాక్స్, ను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచారని, మరెన్నో సేవలు చెయ్యలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తాళ్లపల్లి ఏల్లేష్, గుగూలోతు కనకరాజు, కొణిదల కిషన్ ప్రసాద్, సుద్దాల సురేష్, గోళ్ల శ్రీనివాస్ రావు, మున్న, సతీష్, లు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరలను తగ్గించాలని మహిళ కాంగ్రెస్ నిరసన

**తిమ్మాపూర్ మార్చి 03 (ప్రజామంటలు):** మండలంలోని పోలంపల్లి గ్రామంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆద్వర్యంలో వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన చేయడం జరిగినది. సత్య ప్రసన్న మాట్లాడుతూ సామాన్య మహిళలను గ్యాస్ ధరలను పెంచుతూ ఇబ్బంది పెడుతున్నారు. బిజేపి ప్రభుత్వం పెంచిన దరలను వెంటనే తగ్గించాలని మరియు రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం కూడ ఎలాంటి సబ్సీడు



ఇవ్వకుండా వీరు కూడ దర్నా చేయడం మంచిది కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించి సామాన్య మహిళల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రంలో కరీంనగర్ జిల్లా మహళ కాంగ్రెస్ కార్యదర్శి నేరెల్ల కవితరాజు, తిమ్మాపూర్ మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి, శంకర పట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్యక్షురాలు పద్మ, జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్స్ పద్మ, వందన, ప్రదాన కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



**బైక్ ప్రమాదంకు గురై చేతికి గాయమైన హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్‌ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్**

### కోరుట్ల టౌన్ కాంగ్రెస్ సోషల్ మీడియా
# కో ఆర్డినేటర్‌గా ముహమ్మద్ అయుబ్

**కోరుట్ల మార్చి 03 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణానికి కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా ముహమ్మద్ ఆయుబ్ కు జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు గారు నియామక పత్రం అందించారు. ముహమ్మద్ అయుబ్ మాట్లాడుతూ.... దేశానికి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ ఉన్నతి కోసం తీవ్రంగా కృషి చేస్తామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్తాను అని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియమకం అయ్యేందుకు సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మాజీ ఎంపి మధుయాష్కీ,కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా ఛైర్మెన్ మన్నె సతీష్, స్టేట్ కో ఆర్డినేటర్ పెట్టెం నవీన్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ముహమ్మద్ నసీర్, ఎడ్ల నవీన్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణలకు, కాంగ్రెస్



కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ రిజ్వాన్ పాషా, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, ముహమ్మద్ ముజ్బిత్, ముహమ్మద్ బారి, అర్బాజ్, డా. రమేష్, రాజు, అయుభ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ముహమ్మద్ నసీర్, ఎడ్ల నవీన్, వాసం అజయ్ లు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరల పెంపుపై నిరసన

**కోరుట్ల మార్చి 03 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పై పెంచిన ధరలకు నిరసనగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల



నియోజక వర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సూచనల మేరకు కోరుట్ల పట్టణములో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద రహదారిపై వంటా, వార్పు చేసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజల పై పెను భారాన్ని వేస్తుందని బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు కొమ్ము కాస్తు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని కులాల, మతాల పేరుతో దేశాన్ని విచ్చిన్నము చేస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం నేర్పుతారని వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, వైస్‌చైర్మన్ గడ్డంమీది పవన్ ఎంపీపీ తోట నారాయణ, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్ రావు వైస్ ఎంపీపీ చీటీ స్వరూప, కౌన్సిలర్లు, సర్పంచులు, సింగిల్ విండోచైర్మన్లు పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



### గ్యాస్ ధరల పెంపుపై భగ్గుమన్న బిఆర్ఎస్
# నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**ఎల్కతుర్తి, మార్చి 03 (ప్రజామంటలు):** హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్. హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ....

నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి అధికారంలోకి రాకముందు 400 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు 1200 వరకు చేరిందని అంచలంచలుగా గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్య నిరుపేద ప్రజలు గ్యాస్ వినియోగించుకోలేక వంట చెరుకుపై ఆధారపడే పరిస్థితి తీసుకొచ్చిందని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని తక్షణమే గ్యాస్ పై పెంచిన అధిక మొత్తాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు మహిళలు ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు బూర్గుల రామారావు ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కడారి రాజు సింగల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్ బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు తంగేళ్ల ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్‌వి ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్ sc సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి కార్యదర్శి జూపాక జడ్సన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతు సమితి కో ఆర్డినేటర్లు వివిధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మహేందర్ మదన్మోహన్ రావ్ గుండా ప్రతాపరెడ్డి, అల్లకొండ రాజు, సాతూరి చంద్రమౌళి, ప్రదీప్ కుమార్, ప్రేమ్ సాగర్ రావు, సమ్మయ్య కొమురయ్య, కోమల, రాజేశ్వరరావు, దేవేందర్ రావు, ప్రతాప్, జంగం రాజు వెంకన్న, భద్రయ్య, శ్రీనివాస్, కార్యకర్తలు యూత్ నాయకులు చిట్టి గౌడ్, పంచనగిరి స్వామి, శ్రవణ్, ప్రవీణ్, నవీన్, భాస్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ఇంద్రనగర్ గ్రామశాఖ సమావేశం

**ఎల్కతుర్తి మార్చి 03 (ప్రజామంటలు):** భారత కమ్యూనిస్టు పార్టీ ఇంద్రనగర్ గ్రామ శాఖ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు హాజరైనారు. మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ మీద 50 రూపాయలు పెంచిందని దీనివలన పేద ప్రజలపై పెనుబారం పడిందని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతంలో కంటే బడ్జెట్ తగ్గించడం జరిగిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పై పునరాలోచన చేయాలని చమురు ధరలు తగ్గించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ర్యాగింగ్ విషయంలో నిర్దిష్టమైన చట్టం చేయాలని ఇలాంటి వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గొర్రె సప్న సహాయ కార్యదర్శిగా అంబాల మొగిలి మరో 9 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.





## ఎస్పీకి భగవద్గీతను అందించిన రాయికల్ ప్రెస్ క్లబ్

**రాయికల్ మార్చి 03 (ప్రజామంటలు):** రాయికల్ పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ను రాయికల్ ప్రెస్ క్లబ్ (రి) సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రెస్ క్లబ్ తరుపున భగవద్గీతను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ పి.కిరణ్ కుమార్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, కోశాధికారి కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, పాత్రికేయులు కడకుంట్ల జగదీశ్వర్, వి. రవి తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)
## గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ ను తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి మాసం సాధారణ




తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఈ తనిఖీ నిర్వహించామని చెప్పారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట జనగామ ఈఆర్వో సిహెచ్. మధుమోహన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు వి. గంగాభవాని, సిబ్బంది శంకర్ తదితరులు ఉన్నారు.



**ఆరుట్ల లోకమంతరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాల పిల్లలకు అన్నదానం చేశారు. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు, ఆరుట్ల ఆదిత్య, ఉడుగుల నరసింహులు, కొత్తపల్లి సుధాకర్, బింగి నరసింహులు.**

## వంటగ్యాస్ ధర పెంపునకు నిరసన

**మెట్‌పల్లి, మార్చ్ 03 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ ధర పెంపునకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాస్త్రి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాలు మేరకు ధర్నా చేశారు.



కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచినందున ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే నిరసన ధర్నా చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళామణులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థినీ ప్రీతి ఆత్మహత్య కారణమైన వారిని శిక్షించాలి

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ



హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కుర్మ, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ,ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కుర్మ మాట్లాడుతూ.... జనగామ జిల్లాకు చెందిన ఆడపడుచు బడుగు బలహీన వర్గాలకు చెందిన గిరిజన మహిళ ఒక డాక్టర్ గా ఎదగడం కోసం ఎంతో కష్టపడి చదువుతున్న ప్రీతి నాయక్ ని ఆత్మహత్య చేసుకున్న విధంగా ప్రేరేపించిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం లభించి 78 సంవత్సరాలైన ఒక బడుగు బలహీన వర్గాలకు చెందిన గిరిజన మహిళ తనకి ఇష్టమైన డాక్టర్ కోసం పూర్తి చేసి డాక్టర్ గా ఎదగలేక పోతున్నందుకు సమాజం బాధ్యత వహించాలని అన్నారు. వేదిక జిల్లా అధ్యక్షుడు వీరస్వామి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎక్కడ ఇలాంటి సంఘటన జరిగినా స్పందించడానికి చైతన్య వేదిక ముందుంటుందని తెలిపారు. సామాజిక అంశాల మీద స్పందించడానికి తెలంగాణ సామాజిక చైతన్యత జిల్లా కమిటీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా నాయకులు భద్రయ్య, మైల అంజయ్య, సామాజికవేత్త శ్రీహరి , రాము కుర్మా,కుమారస్వామి, ప్రవీణ్ శ్రీను సంపత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు చెంపపెట్టు!

అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. తాజాగా ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టం వచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం.. వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం చేస్తూ ఇచ్చిన ఆదేశాలు ప్రజల్లో వ్యవస్థల పట్ల, సుప్రీం పట్ల భరోసాను నింపాయని చెప్పాలి. అదేవిధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని కూడా చెప్పాలి. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంతమైనదని జస్టిస్ జోసెఫ్ పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనరు (సిఇసి), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమించాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలి. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాటం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచన ను స్వాగతించాల్సిందే. న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం గురువారం ఇచ్చిన తీర్పు నిజంగా విప్లవాత్మక మైనదిగానే చూడాలి. ఇదే సందర్భంలో ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో ప్రస్తుతం అనుసరిస్తున్న



విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పార్లమెంట్ కొత్త చట్టం తీసుకొచ్చేంతవరకు త్రిసభ్య కమిటీ విధానమే అమల్లో ఉంటుందని కూడా సుప్రీం స్పష్టం చేసింది. ఒకవేళ ప్రతిపక్ష నేత హౌదా ఎవరికీ లభించ నప్పుడు, ప్రతిపక్షంలో అతి పెద్ద పార్టీకి కమిటీలో ప్రాతినిధ్యం ఉండాలని సుప్రీం కోర్టు నిర్దేశిరచింది. అయితే, ఎన్నికల కమిషనర్ల తొలగింపు ప్రక్రియ, సిఇసిల తొలగింపు మాదిరే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ధర్మాసనం ఈ సందర్భంగా నొక్కి చెప్పింది. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుందని అభిప్రాయ పడింది. రాజ్యాంగ పరిధిలోనే ఇసి పని చేయాలని కూడా పేర్కొంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించింది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో ఎన్నికల కమిషనర్ల స్వతంత్రత, ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి కొన్ని అంశాలపై వ్యాఖ్యానించింది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టు కుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకునే విధానమే ప్రజాస్వామ్యం అన్న అబ్రహం లింకన్ నిర్వచనాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ఉటంకించింది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలని సుప్రీం స్పష్టం చేసింది. ప్రధాని మోడీ, బిజెపిల అక్రమాలను గట్టిగా నిలదీయలేని పరిస్థితులతో ఎన్నికల కమిషన్ తన విశ్వసనీయతను తనే దెబ్బ తీసుకొంటోంది. ఇకపోతే గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లకు లెక్కించిన ఓట్లకు మధ్య తేడా వచ్చింది. అలాగే దాదాపు 25 లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఇలాంటి అక్రమాలు అవకతవకలు బయట్పడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం అని సుప్రీం గగుర్తించింది. ఎన్నికల కమిషనర్లను కేంద్ర ప్రభుత్వమే నియమించే ప్రస్తుత విధానం మారాలన్న డిమాండ్‌కు సుప్రీం తీర్పుతో పరిస్కారం దక్కినట్లు అయ్యింది. ప్రధాని, ప్రతిపక్ష నేత,ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సూచనల మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించే విధానం అమలులోకి రావాల్సిన అవసరం వుందన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని మరింత పారదర్శకం గా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతు అవుతున్న పట్టింపు లేకుండా పోయింది. ఇలా ఉత్పన్నమైన సమస్యలకు అనుమానాలకు ఇసి వద్ద సమాధానం లేదు. వీటికి సమాధానం చెప్పగలిగేలా ఇసి జవాబుదారీగా ఉండేలా చట్టాలు రూపొందించాలి. అధికార పార్టీకి కొమ్ముకాసే విధానాలు పోవాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేసామనే నమ్మకాన్ని పొందుతారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మంచిపనికి చేయూత

వనజ, గిరిజ, లత, వాణి నలుగురు మంచి స్నేహితులు. పాఠాశాలలో ఎప్పుడు చదువులో,అన్ని ఆటలలో,పోటీలలో ఎప్పుడు ఉత్సాహంగా పాల్గునేవారు . వాళ్ళు నెలకోసారి నలుగురు కలిసి ఎవరికైనా సహాయం చేయడం, వాళ్ళల్లో ఎవరికైనా పుట్టినరోజు వచ్చినప్పుడు నలుగురు కలిసి అనాధ ఆశ్రమం, వృద్ధాశ్రామం వంటి వాటికి వెళ్లి వాళ్లకు పళ్ళు, బట్టలు యివ్వడం వాళ్ళతో ఆ రోజుసంతోషంగా గడపడం వంటివి చేసేవారు .

గిరిజ పుట్టినరోజు వారం రోజులు వుంది అనగా నలుగురు కలిసి ఈ




సారి మనం ఏ0 చేద్దాం అని ఆలోచిస్తుండగా వనజ నాకో ఆలోచన వచ్చింది ఈ సారి ఎండాకాల0 వచ్చేసింది కాబట్టి ఒక నిర్ణయానికి వచ్చి, త్రాగే నీరు అందరికి అవసరం, పెద్దవాళ్ళకు, ముసలి వాళ్లకు నీడనిచ్చే గొడుగులు అవసరం, కాబట్టి మనం మనకు దగ్గరలో వున్న ఆంజనేయస్వామి గుడి దగ్గరగా కుండలు పెట్టి చల్లని నీరు అందించే ఒక చలివేంద్రం ఏర్పాటు చేశామంటే గుడికి వచ్చేవాళ్ళు, ఆ పక్కన ఉన్న అంగళ్ళకు వచ్చేవాళ్ళు, గుడికి ఈ పక్కన వున్న కూరగాయల మార్కెట్టుకు వెళ్ళే వాళ్ళు అందరు దాహం తీర్చుకుంటారు . ఏమంటారు " అంది .

" భలే మంచి పని " అంది వాణి. లత నేను నాకు మానాన్న, అమ్మ ఇచ్చిన డబ్బులు తో కొన్ని గొడుగులు కొని తెస్తాను,"అంది. అందరు సరే అనుకుని ఇళ్ళకు వెళ్లి పోయారు .

ఈ సంగతి . మర్నాడు బడి లో ఉపాధ్యాయులకు తెలిసి, వాళ్ళని పిలిచి మీరుమంచి పని చేస్తున్నారు .. అందుకు మాతరపున కొంత డబ్బులు ఇవ్వదలుచుకున్నాం వాటితో చలివేంద్రం తో పాటు, కొబ్బరి బొండాలు, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వండి " అనగానే అందరు చప్పట్లు కొట్టారు . వాళ్ళ తరగతి పిల్లలు కుడా తమకు తోచినంత డబ్బు పోగు చేసి ఇచ్చారు.

గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసారు. అక్కడవున్న ముసలి బిచ్చ గాళ్ళకు, కొంతమంది పేదలకు గొడుగులు అందచేసారు. ఇదంతాతెలిసిన అక్కడి అంగళ్ళ వాళ్ళు గుడా పిల్లల్ని అభినందించారు, వాళ్ళుగుడా తమవంతు సహాయం ఎండాకాల0 పోయేంత వరకు చేస్తాం అన్నారు. చలివేంద్రం భాద్యత, మజ్జిగ, కొబ్బరి నీళ్ళు అందరికి అందేలా చూసుకుం టామని .. మీరు సమయం వృద్దాచేసుకోక బడికి వెళ్లి హాయిగా చదువుకోమని చెప్పరు.

చలి వేంద్రానికి సరోజినీ దేవి పాఠశాల విధ్యార్థులు ఏర్పాటు చేసినందుకు సరోజినీ దేవి చలివేంద్రం అని పేరు పెట్టారు. మర్నాడు బడిలో ప్రేయర్‌లో ప్రధానోపాధ్యాయుడు వాళ్ళను పొగిడి చేసేది మంచి పని అయితే దాని సహాకారం చేయూతఎప్పుడు వుంటుంది. అందుకే ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులు మిన్న అని మదర్ థెరిస్సా చెప్పింది అనగానే బడి ఆవరణం అంతా చప్పట్లతో మారు మ్రోగింది

– కంచనపల్లి ద్వారకనాథ్,
9985295605. 7981499423

## అనితర సాధ్యం...బులుసు త్యాగం..

### మార్చి 4...బులుసు సాంబమూర్తి జయంతి

దేశ స్వాతంత్ర్య పోరాటంలో సర్వం త్యాగం చేసిన ఒక చిత్తశుద్ధి, అంకిత భావం, నిజాయితీ గల వ్యక్తి తీవ్ర నిరాదరణకు గురైన విషయం చాలా మందికి తెలియనిది. ఒక రాష్ట్రం ఏర్పాటు కోసం కృషి చేసిన నేతను రాష్ట్రం ఏర్పడిన సందర్భం లో ఆయన అహ్వానింప బడని బాధాకరమైన నేపద్యం ఉంది. రాష్ట్ర శాసన సభాపతిగా పని చేసిన ఓ నేత స్వాతంత్ర్య సమర యోధుల పెన్షన్ పొందలేని దుస్థితికి, తిండిలేక భిక్షాటనం చేసిన హృదయ విదారక సన్నివేశాలకు ఆంధ్ర రాష్ట్ర చరిత్ర మౌన సాక్షీభూతంగా నిలిచి ఉంది.

కాంగ్రెస్ పార్టీ, స్వాతంత్ర్యానికి ముందు, అధిక శాతం దేశభక్తుల, త్యాగ ధనుల పార్టీగా వుండేది. అలాంటి నిస్వార్థ త్యాగాల భాగ స్వామ్య ఫలితంగానే స్వాతంత్ర్య సాధన సాధ్యమైంది. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే నేటి నాయకుల లాగా కాకుండా, స్వాతంత్ర్య




సాధనకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, ఎన్నో రకాలుగా లక్ష్య సాధనలో సకలం ఫణంగా పెట్టి పోరాడిన వారెందరో. లక్ష్య సాధన జరి గాక, నిర్లక్ష్యానికి గురైన వారింకెందరో. అలాంటి వారిలో అగ్రగణ్యుడు... బులుసు సాంబమూర్తి. సుఖమయ జీవితా న్ని గడపడానికి అన్ని అవకా శాలు అంది పుచ్చుకుని కూడా, దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన త్యాగధనుడు, అసలు సిసలైన దేశభక్తుడు బులుసు సాంబమూర్తి. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పాత్ర మరచి పోలేనిది. మహాత్మా గాంధీ కన్నా ముందుగానే కొల్లాయి కట్టి సామాన్య ప్రజలతో మమేక మైన నిస్వార్థ సేవా పరాయణుడు బులుసు సాంబమూర్తి అని, ఈతరం వారికి తెలియక పోవచ్చు.

ఆయన తూర్పు గోదావరి జిల్లా, దుళ్ల గ్రామంలో 1886, మార్చి 4 న జన్మించారు. ఆయన తండ్రి సుబ్బావాధానులు వేదపండితులు. కుటుంబమంతా దానధర్మాలు చేస్తూ ధార్మిక జీవనం సాగించే వారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి బి.ఏ. పరీక్షలో ఉత్తీర్ణులై, విజయనగరం మహారాజా కళా శాలలో కొంతకాలం భౌతిక శాస్త్రం బోధించారు. స్వేచ్ఛా స్వభావి అయిన సాంబమూర్తికి ఈ ఉద్యోగం అంతగా నచ్చలేదు. ఉద్యోగానికి రాజీనామా చేసి న్యాయవాద వృత్తి చేపట్టాలని నిర్ణయించు కున్నారు. బి.ఎల్. పరీక్షలో ఉత్తీర్ణులై 1911లో కాకినాడలో న్యాయవాద వృత్తిని స్వీకరించి, మహాత్ముని పిలుపు నందుకొని న్యాయవాద వృత్తిని వదలి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. 1919లో హొంరూల్ ఉద్యమంలోను, 1930లో ఉప్పు సత్యాగ్రహంలోను, 1932లో శాసనో ల్లంఘన ఉద్యమంలో, 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో, పలు సత్యాగ్రహాలలో పాల్గొని కారాగార శిక్షలు అనుభవించారు. 1927లో నాగపూరు పతాక సత్యాగ్రహ దళానికి నాయకులు గాను, 1928 లో హిందూస్థానీ సేవా దళానికి అధ్యక్షులుగా పని చేశారు. తరువాత తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీకి అధ్యక్షులుగా, 1929లో అఖిల భారత కాంగ్రెసు కమిటీలో సభ్యులుగా వ్యవహ రించారు. 1930 ఉప్పు సత్యాగ్రహ సమయంలో తన సహచరులతో చొల్లంగి సముద్ర తీరానికి వెళ్ళి ఉప్పును తయారు చేశారు. సాంబ మూర్తిని అరెస్టుచేసి వెల్లూరు జైలు కు తరలించారు. 1935-37 మధ్య కాలంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా వ్యవహ రించారు.

1935లో మద్రాసు ప్రోవిన్షియల్ ఎస్సెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి నప్పుడు, చక్రవర్తి రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. సాంబమూర్తి 1937 నుంచి 1942 వరకూ స్పీకరుగా ఉన్నారు. 1937లో కాంగ్రెసు మంత్రివర్గ పరిపాలనలో మద్రాసు రాష్ట్ర శాసనసభకు సభాపతిగా విధులను సంప్రదా యాలకు అనుగుణంగా, మర్యా దగా, అద్వితీయంగా నిర్వహించి సభకు గౌరవ ప్రతిష్ఠలను సమకూర్చారు.

1923 లో అఖిల భారత కాంగ్రెస్ మహాసభ కాకినాడలో మూడు రోజులపాటు నిర్వహించిన సభకు దేశంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రాగా, ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా దేశభక్త కొండ వెంకట ప్పయ్య, కార్యదర్శిగా ఉండగా, ఆ సమయంలోనే సాంబమూర్తి ఏకైక కుమారుడు మరణించాడు. అయినా ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అద్భుతమైన బులుసు బాధ్యతగా ఏర్పాట్లు చేసారు. జరిగిన విషాదం తెల్సుకున్న గాంధీజీ ఆ సభ సెషన్ ను ఆపేశారట. భారత కోకిల సరోజినీ నాయుడు సాంబమూర్తి స్థిత ప్రజ్ఞతకు చలించి అప్పటి కప్పుడు ఆ సభలో ఆశువుగా గీతాన్ని ఆలపించారట. ఉప్పు సత్యాగ్రహ సమయంలో ఉప్పు మీద పన్ను ఎత్తివేసే వరకు ఆహారంలో ఉప్పు వేసుకోనని ప్రతిజ్ఞ చేయడాన్ని బట్టి అయన వ్యక్తిత్వం అర్థం అవుతుంది. 1937లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు స్పీకర్‌గా ఎన్నికై, పని చేసి, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనేందుకు ఆ పదవి వదులు కున్న దేశభక్తులు బులుసు.



-ఆర్కె సంగనభట్ల
9440595494







### బోర్డులకే పరిమితమయిన క్రీడా ప్రాంగణాలు..

# ఒక బోర్డు.. నాలుగు కర్రలు

**చాలా చోట్ల స్కూళ్లలోనే ఏర్పాటు, వసతులు పరికరాలు లేక కన్నెత్తి చూడని క్రీడాకారులు**

**వేలేరు మండలంలో పలు గ్రామాల్లో లక్షలాది రూపాయలు వృధా..!ఒక్కో ప్రాంగణానికి రూ.4లక్షలకు పైగా వృధా ఖర్చు**

**క్రీడా ప్రాంగణం బోర్డు పెట్టి నిధులు నొక్కేసిన ఆయా గ్రామ సర్పంచ్‌లు**

**అవినీతి మత్తులో కళ్ళు ముసుకోపోయి పట్టించుకోని అధికారులు**

**వేలేరు,మార్చి 02 (ప్రజామంటలు):** గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రతి పట్టణ కేంద్రాల్లో,గ్రామలల్లో ఉపాధిహామీ నిధులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.ఆర్భాటంగా మొదలు పెట్టినటువంటి ఈ మైదానాలు కేవలం ఎక్కువ చోట్ల ఒక బోర్డు నాలుగు కర్రలు పాతడంతోనే సరి పెట్టుకుంది.ఎక్కడికక్కడ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, పీచర, శాలపల్లి,వేలేరు,కన్నారం గ్రామాలలో పనులు పూర్తయ్యాయి అని అధికారులు తెలిపారు.కానీ ఏ ఒక్క క్రీడా ప్రాంగణాలలో కూడా పరికరాలు లేకుండా కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి పూర్తి నిధులను స్వాహా చేశారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులు పోలీసు కానిస్టేబుల్ ఈవెంట్స్ సెలెక్షన్ కోసం ప్రిపేర్ అవుదామన్న ఎలాంటి సదుపాయాలు లేకపోవడంతో కేవలం పేరుకే క్రీడా ప్రాంగణాలు అని బోర్డు పెట్టి అరచేతిలో వైకుంఠం చూపే మాదిరిగా ఉన్నాయని గ్రామీణ యువత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో యువకులే చావు దెబ్బ తినిపిస్తారనే మాటలు వినిపిస్తున్నాయి. ఈ గ్రౌండ్ లు పూర్తి స్థాయిలో కంప్లీట్ అయితే రానున్నా రోజుల్లో అభ్యర్థులు ఇక్కడ శిక్షణ పొందేందుకు అవకాశం ఉంటుంది. క్రీడా ప్రాంగణాలు నిర్మాణం చేపట్టి 8 నెలలు అవుతున్నా చాలా చోట్ల క్రీడా ప్రాంగణాలు అసంపూర్తిగానే ఉన్నాయి.పలు గ్రామలల్లో క్రీడా ప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి.అవినీతి మత్తులో అధికారులు కళ్ళు ముసుకుపోయి పాలన సాగిస్తున్నారు చాలా వరకు క్రీడా ప్రాంగణాలలో అవసరమైన వసతులను పరికరాలను కల్పించలేదు.ఖోఖో,కబడ్డీ,వాలీబాల్,లాంగ్ జంప్ కోర్టులను ఏర్పాటు చేయాల్సి ఉన్న పట్టించుకోలేదు..



ఇప్పటివరకు తమకు ఎలాంటి కిట్లు అందలేదని క్రీడాకారులు అంటున్నారు.ఇక క్రీడా ప్రాంగణాల చుట్టూ వేప,గుల్మార్,కానుగ, చింతతో పాటు పలురకాల నిడనిచ్చే మొక్కలు నాటాల్సి ఉండగా ఎక్కడ నాటలేదు.కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి. ఏ ఒక్క క్రీడాకారుడు గానీ అటువైపు కన్నెత్తిచూడని పరిస్థితి ఉంది.ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం, ఆఫీసర్ల నిర్లక్ష్యం వల్లే మండలంలో క్రీడా ప్రాంగణాల పేరిట లక్షలాది రూపాయలు వృధా అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఓ వైపు వందల ఎకరాల సర్కారు భూములను ప్లాట్లు చేసి అమ్ముకుంటోంది. కానీ ఆఫీసర్లు మాత్రం క్రీడా ప్రాంగణాలకు స్థలాలు దొరకడం లేదనే సాకుతో చాలా చోట్ల స్కూల్ గ్రౌండ్లనే ప్లే గ్రౌండ్ లుగా ఎంపిక చేసారు.వాటినే డెవలప్ చేసినట్లు చూపి కేంద్రం ఇచ్చే ఉపాధి నిధులను స్వాహా చేశారు.ఒక ఎకరా స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు రూ.4 లక్షలకు పైగా ఎన్ఆర్ జీఎస్ ఫండ్స్ ద్వారా వాడుకునేలా ప్రభుత్వం అవకాశమిచ్చింది.

ఎకరా స్థలం దొరకనప్పుడు అర ఎకరాలలో ఏర్పాటు చేసుకోవచ్చని సూచించింది. కానీ చాలా చోట్ల స్కూళ్లు, ఆఫీసుల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్స్ అర ఎకరం కంటె తక్కువ విస్థీర్ణంలో ఏర్పాటు చేశారు.కొంచెం స్థలం కనబడితే చాలు దానికి క్రీడాప్రాంగణం అని బోర్డు పెట్టేసారు.మరికొన్ని చోట్ల అయితే మరి విచిత్రంగా కేవలం బోర్డు మాత్రమే కనిపిస్తుంది..గ్రౌండ్ కనిపించదు బోర్డులు పెట్టి నిధులను నొక్కేసి చేతులు దులిపేసుకున్నారు. ఆయా చోట్ల చదును పేరుతో బ్లేడ్ ట్రాక్టర్ తో నాలుగుసార్లు అటూ ఇటూ తిప్పి పెద్ద పెద్ద బోర్డులు పెట్టి నాలుగు కర్రలు మాత్రమే తగిలించారు.గ్రామాలల్లో యువత ,విద్యార్థులు వినియోగించుకునేలా ప్రోత్సహించాల్సి వున్నా ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు.క్రీడా ప్రాంగణాల పరిస్థితి చూస్తుంటే ప్రభుత్వ నిధులను నీళ్ల పాలు చేయడమే లక్ష్యంగా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసారేమో అనేలా ఉంది.ఎందుకు ఇలా జరిగింది అని అరా తీస్తే మాత్రం వారి నుంచి వచ్చే సమాధానం స్థలం లేకపోవడంతోనే ఉన్నదాంట్లోనే క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేసాం అనే సమాధానాలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీలైనంత త్వరగా అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చెసి క్రీడా కారులకు సదుపరికారాలను ఏర్పాటు చేయాలని చెబుతున్నారు.

### కార్పోరేట్లకు ఊడిగం మానాలి

# ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు



స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కార్పోరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పు కోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్స్‌గా మార్చేసింది.

భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి.

అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తు లో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్ మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.



## టీపీసీసీ రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ పుట్టినరోజు

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతి శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పాలు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రీన్ మార్కెట్ వెనుక గల రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో పాలు పండ్లు మరియు 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఒబిసి డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్,ఎన్ ఎస్.యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జనగామ మండల అధ్యక్షులు కొన్నె మహెందర్ రెడ్డి, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట క్రాంతి కుమార్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వల్ల బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అని, రాబోయే కాలంలో శ్రీకాంత్ అన్న గారిని అంబర్ పేట్ నుండి ఎం.ఎల్.ఎ గా గెలిపించి అసెంబ్లీ కి పంపాల్సిన బాధ్యత బిసి ల పై వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ యాదవ్, జనగామ మండల బిసి సెల్ అధ్యక్షులు కూరాకుల నాగరాజు ముదిరాజ్, బచ్చన్నపేట మండల బిసి అధ్యక్షులు దాచపల్లి నర్సింగరావు, జిల్లా కో ఆర్డినేటర్ చల్ల తిరుపతి, జాయింట్ కో ఆర్డినేటర్ కోల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్రటరీ లు భండారి తిరుపతి, జోగు రాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపల్లి అశోక్, నెర్మెట్ట యూత్ కాంగ్రెస్ మాజి అధ్యక్షులు బొక్క సుజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధర తగ్గించాలని ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా

**కోరుట్ల, మార్చి 03 (ప్రజామంటలు):** పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల.బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈరోజు కోరుట్ల పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ తగ్గించాలని వందలాదిమంది మహిళలు



ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ఇష్టనుసారంగా 8 సంవత్సరాల కాలంలో 14 సార్లు వంట గ్యాస్ ధరను పెంచుతూ, మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల పై పెద్ద ఎత్తున వారాలు మోపుతుందని, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్డిఏ ప్రభుత్వం రాకముందు 8 ఏళ్ల కిందట రూ.400/- ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధరను రోజురోజుకు పెంచడం మూలంగా పేద, మధ్య తరగతి ప్రజలపై మోయరాని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం జగిత్యాల ప్రజా సంఘాల జిల్లాకన్వీనర్ జి తిరుపతి నాయక్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రాంతంలో రోజువారి కూలీ చేసుకుని బతుకే కార్మికులు వ్యవసాయ కూలీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో బతుకు భారంగా రోజురోజుకు పేదరికంలో తమ కుటుంబాలను కలుపుతున్నారని, సొంత ఇండ్లు లేక ఇండ్ల స్థలాలు లేక, ఇండ్ల కిరాయిలు చెల్లించలేక, అనేక ఇబ్బందులకు పడుతున్నారని, జిల్లాలో వేలాదికరాల ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని పాలకులు ప్రభుత్వ భూములలో పేదల కింద స్థలాలు పంచాలని, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లాలో ఇళ్లస్థలాల పోరాటం చేస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. చౌదరి, సిపిఎం నాయకుడు గుమ్మడి రమేష్, మహిళ నాయకురాలు నాగరాణి, ఉమా, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే గొప్ప సంపద

### ప్రజల ఆరోగ్యాన్ని పెంచేందుకు ఓపెన్ జిమ్

### యువత ఫిట్ నెస్‌కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

### సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

**వేలేరు, మార్చి 03 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు నాగ కుమారి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఆరోగ్యం ఉన్నవారే అధిగా సంపన్నులని, యువత ఫిట్ నెస్‌కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యవత పెడదోవ పెట్టకుండా క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని రోజు వ్యాయామం చేస్తూ ఫిట్ గా ఉండాలని ఒకప్పుడు యువతకు వ్యాయామశాలలు అక్కడక్కడ



ఉండేవని ఇప్పుడు ఓపెన్ జిమ్‌లు అన్ని చోట్ల ప్రారంభమయ్యాయని తెలియ చేసారు. కరోన తరువాత అందరిలో ఆరోగ్యంపై స్పృహ పెరిగిందన్నారు. ఇప్పుడు అధిక ధనవంతుడు ఆరోగ్యం ఉన్నవాడేనని అన్నారు.ప్రజలు గ్రామాలలో ప్రారంభం అయినటువంటి పల్లె ప్రకృతి వనాలు, వాకింగ్ కోసం వాకింగ్ ట్రాక్ లను ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసిన వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మంచి ఆలోచనతో పాఠశాలలో ఈ జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సూత్రపు తిరుమల, శేఖర్, శ్రీకాంత్, నిరంజన్, కుమార్, అంకుశావళి గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైనది

### - జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రిసెప్షన్ అధికారులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వివిధ



రకాల అభ్యర్థనలు/ ఫిర్యాదులు/ సమాచారం/ సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైనదని, ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థపై నమ్మకం విశ్వాసం కల్పించడంలో రిసెప్షన్ అధికారి ముఖ్య పాత్ర వహిస్తారని తెలిపారు.

రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహ పూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల సానుభూతితో వ్యవహరించాలని తెలిపారు. వ్రాత పూర్వక ఫిర్యాదు విషయంలో ఫిర్యాదును సూక్ష్మంగా చదివి పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం సిసిటిఎన్ఎస్‌లో ఫిర్యాదు లోని విషయాలను నమోదు చేయాలని తెలిపారు.

ప్రతి పిటిషన్ ను దాని స్టేటస్ ను బట్టి అప్లోడ్ చేయాలి.

ఫిర్యాదుల తీవ్రతను బట్టి వెంటనే స్పందించి తన పై అధికారులకు గాని లేదా ఇతర వర్టికల్ అధికారులకు గాని తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఫిర్యాదుదారులను ఎస్ హెచ్ వో లేదా ఇంచార్జి అధికారులతో కలిపించి ఆ వివరములను మరియు తీసుకున్న చర్యల వివరాలను సిసిటిఎన్ఎస్ పిటిషన్ మేనేజ్మెంట్ అప్లికేషన్ లో నమోదు చేయాలని తెలిపారు.

పెండింగ్ యాక్టివిటీస్ రిపోర్ట్, అప్లికేషన్ స్టాస్టిక్ రిపోర్ట్ %ు% పిటిషన్ మేనేజింగ్ సిస్టమ్‌లో పిటిషన్ పత్రాలను అప్‌లోడ్ చేయడం మరియు సిటిజన్ ఫీడ్ బ్యాక్ %ు% 5ఎస్ కాన్సెప్ట్ సిస్టమ్ అమలు గురించి వివరించారు.

రిసెప్షన్ వద్ద మరియు పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండునట్లు తాను నిర్వహించే సిస్టం, రికార్డ్స్ నీ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశంలో ఉన్నట్లు చూసుకుని సులభంగా అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలి అని సిబ్బందికి తెలిపారు.

విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రిసెప్షన్ అధికారులకు రివార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరలాల్ డిసిఆర్బి మరియు ఐటి కోర్ సిబ్బంది, రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి : జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

### కథలపుర్ , మేడిపల్లి, రాయికల్, పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** ఎస్పీ స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు . రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు.అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. దయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.



గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు.

మెట్పల్లి డిఎస్పి రవీంద్రారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, కోరుట్ల సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు రామచంద్రరావు, సుధీర్ రావు, కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరిస్తా

### టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడి

**తిరుమల,మార్చి3(ప్రజామంటలు):** తిరుపతిలో భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరిస్తా మని టీటీడీ ఈవో ధర్మారెడ్డి చెప్పారు. భూములు రిజిస్ట్రేషన్ చేయరాదని ప్రభుత్వానికి పంపిన లేఖను తాత్కాలికంగా నిలిపివేయాలని మరో లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. టీటీడీ భూములను సబ్ డివిజన్ చేసి వాటి రిజిస్ట్రేషన్లు మాత్రమే నిలిపివేయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. టిటిడికి చెందిన కొన్ని సర్వే నంబర్లలోని విస్తరణం, సబ్ డివిజన్ల డూప్లికేషన్‌లను సరిచేసి మరో జాబితాను ఎండోమెంట్స్ కమిషనర్ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖకు వివరాలు అందజేస్తామన్నారు. శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం అనంతరం మీడియా ప్రతినిధులతో ఈవో మాట్లాడారు. తిరుపతి జిల్లాలోని తిరుపతి మండలం, తిరుపతి డివిజన్‌లో ఉన్న వివిధ సర్వే నంబర్‌లలో చాలా వరకు విస్తరణలు డూప్లికేషన్ అయ్యాయని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, ఐజిఆర్ఎస్ వెబ్‌సైట్‌లో ఏర్పడిన పొరపాట్లు సరిదిద్దాతా మన్నారు. దేశవ్యాప్తంగా 7126.85 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న టీటీడీకి చెందిన 960 స్థిరాస్తుల్లో 690 ఆస్తులు 6657.43 ఎకరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నాయన్నారు. అందులో తిరుపతిలోనే



దాదాపు 3663 ఎకరాలు ఉన్నట్లు చెప్పారు. వివిధ కోర్టు కేసుల పరిధిలో 584 ఎకరాలు వివాదంలో ఉన్నాయని చెప్పారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, దూపిలకషన్ తొలగించి, సబ్ డివిజన్లతో సవరించిన జాబితాను ఎండోమెంట్స్ కమిషనర్‌కు సమర్పిస్తాం' అని ఈవో తెలిపారు.

## ఉద్యోగులను బతకలేని పరిస్థితికి తెచ్చారు

### అందుకే ఉద్యమ బాట పట్టాం: బొప్పరాజు

**ఒంగోలు,మార్చి3(ప్రజామంటలు):** మాకు బతకలేని పరిస్థితి తీసుకువచ్చారు కాబట్టే ఉద్యమబాట పడుతున్నాం అని ఉద్యోగ సంగాల నేతలు ఆవేదన చెందారు. ఉద్యోగుల బకాయిలను రిటైర్‌మెంట్ తర్వాత ఇస్తామని జీవో ఇచ్చారు. మాకు రావాల్సినవి డబ్బులు రావు. మేము దాచుకున్నవి ఇవ్వరు అని ఏపీ జేఏసీఅమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి మా ఉద్యమ కార్యాచరణ ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉద్య మంపై మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగసంఘాలతో చర్చించారని, ఇప్పటికే ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని చెప్పామని తెలిపారు. కరోనా దృష్ట్యా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించామని గుర్తుచేశారు. పీఆర్సీ రాయితీలను తగ్గించడం వల్లే రోడ్డు మీదకు వచ్చామని పేర్కొన్నారు. ఒకటో తేదీన ఇవ్వాల్సిన వేతనాలు ఎప్పుడిస్తారో తెలియదని వాపోయారు. తమది ఉద్యమం కాదు.. ప్రభుత్వం విస్మరించిన పనిని గుర్తుచేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన రాయితీలు ఇస్తామని లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని బొప్పరాజు డిమాండ్ చేశారు. ల్గ÷సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులకు వేతన వెతలు ప్రారంభమయ్యాయి. జీతం చేతికి ఎప్పుడు అందుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విడతలవారీగా జమ చేస్తుండడంతో కొందరి ఖాతాల్లో పడే సరికి నెల ముగిసిపోతోంది. కొన్నిశాఖల్లో పనిచేస్తున్న వారికి రెండు




నెలలు గడిచి మూడో నెల ముగింపునకు వస్తున్నా ఇంకా వేతనం అందని పరిస్థితి ఏర్పడింది. పనిచేసిన కాలానికి జీతాలివ్వండి మహాప్రభో అని వారు అడుక్కోవాల్సి వస్తోంది. అయినా ప్రభుత్వంనుంచి స్పందన లేకపోవడంతో వారంతా అప్పులపాలవుతున్నారు. వాటిని సకాలంలో చెల్లించలేక మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.




## జగిత్యాల పట్టణంలో పోలీసుల ఆపరేషన్ చబుత్ర..

**జగిత్యాల మార్చ్ 03 (ప్రజా మంటలు):** ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో సరైన కారణం లేకుండా రోడ్లపై తిరుగుతున్న 48 మంది యువకులను అదుపులో కి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించిన సీఐ కిషోర్., పట్టుబడ్డ యువకులు కు డిఎస్పీ ప్రకాష్ కౌన్సిలింగ్., ఈ ఆపరేషన్ లో పట్టణ సీఐ కిషోర్, ట్రాఫిక్ ఎస్సై రాము, ఎస్సైలు సంజీవ్, కృష్ణ గౌడ్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## హత్యాయత్నం కేసులో నిందితునికి మూడేళ్ల జైలు శిక్ష,1000 రూపాయల జరిమానా.

**సారంగాపూర్ మార్చి 03 (ప్రజా మంటలు):** హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల అసిస్టెంట్ సెషన్స్?? జడ్జీ కె. ప్రసాద్ తీర్పు ఇచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే... సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన కొమురోజు రాంచంద్రంకు అదే గ్రామానికి చెందిన బంధువు కొమురోజు బ్రహ్మచారికి భూతగాదాలు ఉండేవి. కొమురోజు రాంచంద్రం 2009, అక్టోబర్ 30న ఉదయం పొలం వద్దకు వెల్తుండగా, అదే గ్రామానికి చెందిన కొమురోజు బ్రహ్మచారి, బ్రహ్మచారి అక్క%ఱ% కొడుకు మేడిపెల్లి సురెందర్‌లు రాంచంద్రంను వెంబడించి పారతో దాడిచేశారు. అంతడితో ఆగకుండా రాంచంద్రంను స్కూటర్‌పై ఎక్కించుకొని గ్రామంలోని బల్యాల రమేష్ ఇంటి వద్దకు తీసుకుపోయి మరీ దాడి చేశారు. దాడి విషయం తెలుసుకున్న రాంచంద్రం కొడుకు రాజేందర్, అతడి స్నేహితుడు ఘటనా స్థలానికి చేరుకోగా, వారిని సైతం బెదిరించి పోలీసులకు చెబితే చంపుతామని, పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించారు. గాయపడ్డ రాంచంద్రంను చికిత్స కోసం కొడుకు దివచక్రవాహనంపై జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బాధితుడు రాంచంద్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరిపారు. భూ తగాదాల నేపథ్యంలో బ్రహ్మచారి చంపాలనే నెపంతో రాంచంద్రంపై దాడి చేశాడని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎ. రమేష్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాయిల్ల మురళి కేసు వాదించి నేరాన్ని రుజువు చేయడంతో నిందితుడు బ్రహ్మచారికి మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల సెషన్స్?? జడ్జీ కె. ప్రసాద్ తీర్పునిచ్చారు.

ఈ యొక్క కేస్ లో పీపీ గా సాయిల్ల మురళీ, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రమేష్ , సిఎమెస్ ఎస్ఐ రాజు నాయక్ , కోర్ట్ కానిస్టేబుల్ రామకృష్ణ మరియు సిఎమెస్ కానిస్టేబుల్ కిరణ్ లు నిందితుల కి శిక్ష పడడం లో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితుని కి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ భాస్కర్ అభినందించారు.

## పెద్ద కొడుకులా కెసిఆర్ ఉన్నాడు

### హరీష్ రావుతో పెద్దావిడ చమత్కారం

**సిద్దిపేట,మార్చి3(ప్రజామంటలు):** కేసీఆర్‌పై ఓ వృద్ధురాలు ప్రశంసల వర్షం కురిపించింది. ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉన్న కేసీఆర్ ఉండగా.. మాకేం తక్కువ అని ఆ పెద్దమ్మ కొనియాడింది. కన్న బిడ్డల్లా మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని తెలిపింది. కేసీఆర్ పెద్ద కొడుకులా ఉండగా మాకేంది బిడ్డా.. అంటూ హరీశ్‌రావుతో వృద్ధురాలి ముచ్చట పెటటింది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరూ ఊహించని విధంగా, మిగతా రాష్ట్రాలు ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయి. దాంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్‌పై ఓ వృద్ధురాలు ప్రశంసల వర్షం కురిపిం చింది. ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉన్న కేసీఆర్ అండగా ఉండగా.. మాకేంది బిడ్డా.. అని హరీశ్‌రావుతో ఓ వృద్ధురాలు ముచ్చటించారు. ఎద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ఈ సంద ర్భంగా ఓ ఇంటి ముందు కూర్చున్న ఓ వృద్ధురాలితో హరీశ్‌రావు ఆత్మీయంగా మాట్లాడారు. హరీశ్‌రావు మాట్లాడిన అనంతరం ఆమె కూడా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పెద్ద కొడుకులా ఉండగా మాకు.. తక్కువేముందని అని చెప్పింది. కన్న బిడ్డల్లా మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడని తెలిపింది. నాకు పింఛన్ వస్తుంది.. ఇంటికి నీళ్లు వస్తున్నాయి.. కరెంట్ వస్తుంది. రైతులకు రైతుబంధువస్తుంది.. అందరం సంతోషంగా ఉన్నామని పెద్దమ్మ నవ్వుతూ చెప్పడంతో ఆ ప్రాంతంలో నవ్వులు విరిసాయి.

## ప్రీతి కేసులో నిజాలు రాబడుతున్న పోలీసులు

### సైఫ్ విచారణలో పలు కీలక అంశాలు వెల్లడి

**వరంగల్,మార్చి3(ప్రజామంటలు):** వరంగల్ జిల్లా కేఎంసీ పీజీ విద్యార్థిని ప్రీతి కేసు విచారణలో పురోగతి లభించింది. డాక్టర్ సైఫ్‌ను తమదైన శైలిలో పోలీసులు విచారిస్తున్నారు. రెండు రోజులుగా సైఫ్‌ను విచారిస్తున్న పోలీసులు అతడిపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. డాక్టర్ ప్రీతికి సంబంధించిన ఫోన్ ఆధారంగా సైఫ్‌ను విచారిస్తున్నారు. డాక్టర్ ప్రీతి మొబైల్‌లో 27 స్క్రీన్ షార్ట్స్, మెసేజ్‌లు ఈ కేసులో కీలకంగా మారాయి. డాక్టర్ ప్రీతి నుంచి ఎల్ డీడీ, నాకౌట్ గ్రూపు నుంచి వచ్చిన మెసేజ్?లు, అలాగే.. డాక్టర్ గాయత్రి, డాక్టర్ సంధ్య వద్ద నుంచి వచ్చిన మెసేజ్‌లతో కీలక సమాచారం రాబట్టనున్నారు. డాక్టర్ వైశాలి, డాక్టర్ సంధ్య, డాక్టర్ స్పందన, నిందితుడు సైఫ్ నుంచి ప్రీతి మొబైల్ కి వచ్చిన చాట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొబైల్ టెక్నిషియన్ పెద్దోజు శివ చైతన్య సహాయంతో డాక్టర్ ప్రీతి చాటింగ్ ద్వారా కీలక ఆధారాలు సేకరిస్తున్నారు.

సాంకేతిక ఆధారాలను సరిపోల్చుతూ నిందితుడు సైఫ్ ను విచారిస్తున్నారు. మొత్తం 9 మంది అందించిన కీలక ఆధారాలతో నిందితుడిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. సంఘటనా స్థలం వద్ద ఉన్న ఎంజీఎం హెడ్ నర్స్ ఎల్లందుల సునీత, స్టాఫ్ నర్స్ చిన్నపల్లి కళా ప్రపూర్ణ నుంచి మరిన్ని వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. డాక్టర్ ప్రీతి బ్లాక్ కలర్ షోల్డర్ బ్యాగ్ విచారణలో కీలకంగా మారింది. బ్యాగ్‌లోని మొత్తం 24 ఆధారాలతో కేసును పూర్తి స్థాయిలో విచారిస్తున్నారు. మాజా కూల్ డ్రింక్, లేస్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ కేసులో అనుమానాస్పదంగా మారాయి. అలాగే.. ఎంజీఎం సెక్యూరిటీ గార్డులు రాజబోయిన సాంబరాజు, ఎర్రోజు కిశోర్ ల నుంచి విచారణ అధికారి వివరాలు సేకరించారు. డాక్టర్ సైఫ్ నుంచి సాంకేతిక ఆధారాలను పోల్చుతూ.. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం

**హుజురాబాద్ మార్చి 03 (ప్రజా మంటలు):** మండలంలోని కనుకుల గిద్ద గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ఎక్స్ఎల్ ఆగ్రో సర్వీస్ కంపెనీ వారి సహకారంతో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం మరియు నానో యూరియా వాడడం వల్ల కలిగే ఉపయోగాల గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. పది లక్షల అవుతుందని డ్రోన్ కి అమర్చిన ట్యాంకులో 10 లీటర్ల నీటిలో మనం పిచికారి చేయవలసిన మందులు కలుపుకొని 10 నిమిషాల్లో ఒక ఎకరానికి మందు పిచికారి చేయవచ్చని తెలిపారు. ఈ డ్రోన్ల ను వాడడం వల్ల కూలీల ఖర్చు తగ్గుతుందని అలాగే సమయం కూడా ఆదవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు మహేష్, ప్రభాకర్ ఏఈఓ అచ్యుత్ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రూరల్ మండల కార్యదర్శిగా అజయ్

**జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** బిజెవైఎం జగిత్యాల రూరల్ మండల కార్యదర్శిగా దీకొండ అజయ్ నియమితులయ్యారు. బిజెవైఎంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న అజయ్ ను కార్యదర్శిగా నియమించడం జరిగిందని



రూరల్ మండల అద్యక్షులు పూదరి శ్రీనివాస్ తెలిపారు. అజయ్ నియామకముపై చేనేత సెల్ జిల్లా కన్వీనర్ కొక్కుల గణేష్, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి కురుమ రమేష్, రూరల్ మండల అధికార ప్రతినిధి వొల్లాల రాజశేఖర్ గౌడ్ లు అభినందించారు.

### పార్టీ సభ్యత్వ భీమా
## రూ.2 లక్షల చెక్కు అందజేత

**హుజురాబాద్ మార్చి 03 (ప్రజామంటలు):** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ముద్రబోయిన రవీందర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబానికి భారాస పార్టీ సభ్యత్వ భీమా రూ. 2 లక్షల



రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందించిన హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వైస్ ఎంపీపీ బండి రమేష్, రాంపూర్ గ్రామసర్పంచ్ చేరాల మనోహర్, చెల్పూర్ ఎంపీటీసీ నోముల అరుణ-నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ గ్రంథాలయంలో ఆధ్యాత్మిక భగవద్గీత గ్రంథాల బహుకరణ

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** ప్రజా గ్రంథాలయ ముఖ్య నిర్వాహకులు అధ్యక్షులు జెడ్పిటిసి వంగ రవీందర్ ఉపాధ్యక్షులు పళ్ళ ప్రమోద్





రెడ్డి కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య సర్పంచ్ మాడుగుల కొమురయ్య కోశాధికారి తాళ్ల వీరేశం హాజరయ్యారు. ముల్కనూర్ గ్రంథాలయములో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో ఆధ్యాత్మిక వంద రకాల గ్రంథాలు బహుకరణ చేశారు. గ్రంథాలయానికి సంబంధించిన పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు దాదాపు 50 మంది పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం కావలసిన జ్ఞానం కలిగివుండటం త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాలు చదవాలని కోరారు. ఎల్కతుర్తి కమిటీ హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి బాణాల రవీందర్ రెడ్డి సభ్యులు దాసరి గోపికృష్ణ, రమేష్ చారి, శివ నారాయణ సింగ్, కళ్యాణి, ఇందుశ్రీ, రజిత, విజయ, లలిత, వీరస్వామి, సుమ కీర్తన్ సింగ్, శత్రజ్ఞ, రాణి, రేవతి, లింగమూర్తి తదితరులు సభ్యులు పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించిన ఎంపీపీ మేకల స్వప్న

### హాజరుగాని ఎమ్మెల్యే సతీష్, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్

**ఎల్కతుర్తి మార్చ్ 03 (ప్రజామంటలు):** మండలంలోని కోతుల నడుమ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ మేకల స్వప్న, కోతులనడుమ సర్పంచ్ రజిత దేవేందర్ రావు భూమి పూజ నిర్వహించారు. మండలానికి చెందిన జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ గానీ, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు గాని ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో మండలంలో చర్చానీయ అంశంగా మారింది.

ఎంపీడీవో సునీత, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, డిఈఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పీచరలో అక్రమ మొరం దందా

### అనుమతులు లేకున్నా యదేచ్ఛగా మొరం తవ్వకాలు
### నిద్రమత్తులో అధికారులు

**వేలేరు మార్చి 03 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో అక్రమంగా మొరం మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది. స్థానిక మండలం వేలేరు ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న అధికారులు చోద్యం చూస్తున్న తరుణం. ఉదయం నుండి రాత్రి వరకు మొరాన్ని అక్రమ మార్గంలో తరలిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్న మొరం మట్టి వ్యాపారులు. ఎస్ఆర్ఎస్పీ కాలువ ప్రాజెక్టు కోసం తీసిన మట్టిని ఎలాంటి పర్మిషన్ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లు జేసీబీ,ట్రాక్టర్ లతో అక్రమంగా మొరం తరలిస్తున్నారు. రోజు రోజుకు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోగా, గృహ నిర్మాణాలు ఇతర నిర్మాణాలు పెరగడంతో ఈ దందా ఎక్కువైంది. పట్టా, అసైన్డ్,ప్రభుత్వ భూముల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతున్నారు. ఒక్కో ట్రాక్టర్ కి రూ.500 నుండి 1000 చొప్పున వసూలు చేస్తూ దూరం ఎక్కువైతే అదనంగా మరో రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేస్తూ మొరం దందా జోరుగా కొనసాగిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మొరం దందా కొనసాగుతున్న స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై మొరం దందా సాగిస్తున్నారని ఇంత తతంగమంతా జరుగుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు, నాయకులు కలిసే ఈ వ్యవహారం సాగిస్తున్నారనే వాదనలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు అక్రమంగా ఇష్టం వచ్చినట్లు యధేచ్ఛగా మొరం దందా సాగిస్తున్నారు.మొరం



తరలిస్తున్న వారిని ప్రజలు నిలదీస్తే ప్రభుత్వ పనులకు తీసుకెళుతున్నామంటూ సమాధానం చెబుతున్నారు. మట్టి అక్రమ రవాణ గురించి పలుసార్లు పత్రికలలో ప్రచురితమైనప్పటికి అక్రమార్కులపై ప్రభుత్వ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పట్టించుకునే నాథుడే లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికార యంత్రాంగం ఉన్నదా లేదా అన్నట్టుగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.

దినపత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు కొన్ని రోజులపాటు పనులు ఆపి, అన్ని సద్దుమనిగాక మళ్ళీ ఇతర గ్రామాల్లో మొదలు పెట్టడం చూస్తే అధికారులే అక్రమ రవాణాకు వెన్నుదన్నులా ఉన్నారనేది స్పష్టమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్, సంబంధిత అధికారులు స్పందించి మట్టి, మొరం మాఫియాపై తగిన చర్యలు తీసుకొని సహజ సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



### జనగామకు నేను ప్రాజెక్టులు తెస్తే...ఇప్పుడు ఉన్న పాలకులకు..
## నీళ్లు తెచ్చే స్తోమత కూడా లేదు

**- పొన్నాల లక్ష్మయ్య**

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా అప్పటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్యాలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తెలియజేస్తూ ఈరోజు (3-03-23) ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహూల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగుంపుగా జనగామ నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా జనగామ మండలం వెంకీర్యాల గ్రామం మరియు గానుగుపహాడ్ గ్రామంలో రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర సందేశాన్ని హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రజలతో మమేకమై మాట్లాడుతూన్నా టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య. సముద్ర మట్టని ఎత్తైన ప్రాంతమైన జనగామ ప్రాంతానికి నీటి ప్రాజెక్టులు తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తే ఇప్పుడున్న పాలకులకు పంటలకు సరిపడా నీళ్లు తేలేక వరిపంటలు ఎండిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 9 గంటల పాటు ఏకతాటిగా కరెంట్ ఇచ్చిందని కానీ ఇప్పుడు 24 గంటల కరెంటు ఇస్తునము అని చెప్పుకునే బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ టైం కి ఇస్తుందో ఏ టైం కి ఇస్తలేదో తెలియక రైతుల అవస్థలు పడుతున్నారని ఐ హెూల్టేజ్ ల వల్ల మోటార్లు కాలిపోతున్నాయి వెయ్యికొద్దీ రూపాయలను మోటార్లను బాగు చేసుకోవడం కోసం నష్టపోతున్నారని తెలిపారు. జనగామ మండల ప్రజలతో మమేకమై సాగుతున్న హత్ సే హాథ్ జోడో యాత్ర కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ వృద్ధులందరికి పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, సబ్సిడీ ఎరువులు, రైతు రుణమాఫీ, విత్తన సబ్సిడీ, పనిముట్ల సబ్సిడీ, ఉచిత బావుల తవ్వకాలు, బోరుబావులు, భూమిలేని పేదలకు భూపంపిణీ, ఉచిత వ్యవసాయ కరంటు, దళితులకు 50 యూనిట్ల కరంటు ఉచితం, మహిళలకు పావలావడ్డీ రుణాలు, మ్యాచింగ్ గ్రాంట్, ఆడపిల్లలకు 20వేల బాండ్ , ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ, ఉద్యోగులకు హెల్త్ కార్డు, ఫీజు రియంబర్స్మెంట్, ఎన్నో పథకాలను ప్రజలకు చేరువైన తీరును ప్రజలముందు పెట్టి నేడు అమలవుతున్న పథకాల విధానాలను, పాలకుల నడవడికను అడిగి తెలుసుకుంటూ రానున్న రోజుల్లో పక్క కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయబోయే పక్క హామీలు రెండు లక్షల రూపాయల రైతుకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ధరణిపోర్టల్ రద్దు, మహిళా సంక్షేమం, ఉద్యోగ క్యాలెండర్ లాంటివి వివరిస్తూ ముందుకు సాగుతున్న వైనం ప్రజల్లో ఆలోచన మొదలైంది.. నిశ్శబ్ద విప్లవం రాబోతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగజి జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ వడ్లకొండ పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, వెంకీర్యాల గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ , గానుగుపహాడ్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, జనగాం మండలం ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్ జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యండి యాసిన్, ఎల్లంల గ్రామ అధ్యక్షుడు బిర్రు నర్సింహులు, పెంబర్తి గ్రామ అధ్యక్షుడు బంద్రు సిద్ధులు, ఎస్‌టి సెల్ జనగామ మండల అధ్యక్షుడు ఆనంద్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట క్రాంతి, బిసి సెల్ నాయకులు ఈర్ల లక్షణ్, బాల్నే నరేష్, నరేంద్ర గౌడ్, పిట్టల రాజు, యండి అజం తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలు నాయకత్వ
## లక్షణాలు పెంపొందిస్తాయి

**డిఐఈఓ భైరి శ్రీనివాస్**

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి భైరి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.



జనగామ ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన కళాశాల క్రీడా దినోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున కళాశాల విద్యార్థులు రాబోయే పరీక్షలు బాగా వ్రాయాలని, కళాశాలకు కావాల్సిన వసతులు సమకూరుస్తమని తెలిపారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ వేముల శేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.... క్రీడాకారులు ఎక్కువ శక్తిని కలిగి, ఆరోగ్యంగా ఉంటారన్నారు. నిర్ణయాత్మక నైపుణ్యాలు, ఇతరులకు మద్దతునిచ్చే అనుభవాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడల వల్ల యువత సామాజిక నైపుణ్యాలను, టీమ్ వర్క్ నైపుణ్యంను మెరుగు పడుతుందని, క్రమశిక్షణ అలవాటు అవుతుందని కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి మరిపెల్ల రవిప్రసాద్ అన్నారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, నరేష్ డిప్యూటీ తహసీల్దార్ కలెక్టరేట్) లైబ్రరియాన్ రంగన్న, అధ్యాపకులు సతి నందిని పటేల్, మహమ్మద్ అఫ్జల్, డాక్టర్ వస్కుల శ్రీనివాస్, డాక్టర్ వరుధిని, డాక్టర్ సవ్వసి శ్రీనివాస్, కాపర్తి శ్రీనివాస్, ప్రియదర్శిని, రేఖ, రజిత, ముక్తదిర్ పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలపై
## పోరాటాలు చేయాలి

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు కూలీల వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచంద్ర నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో వీరనారి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిఐటియు,రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అధ్యక్షత వహించగా చందునాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 11న పాలకుర్తిలో సీఐటీయూ,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహిస్తామని, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, రైతు సంఘం మండల కార్యదర్శి పనికిర రాజు, ప్రజా సంఘాల మండల నాయకులుశ్రీలత, కే.రమేష్, జి.రాము, కే.స్వామి తదితరులు పాల్గొన్నారు.

### రాఘవపేట్ వెంకటేశ్వర కళ్యాణంలో పాల్గొన్న
## కలెక్టర్, జెడ్పి చైర్పర్సన్, ఎస్పీ

**జగిత్యాల, మార్చి 03 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం రాఘవ పేట్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాష, ఎస్పీ భాస్కర్, వారి వెంట జెడ్పీటీసీలు, ఎంపిపి లు, మున్సిపల్ చైర్మన్ లు, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు, తదితరులు ఉన్నారు.







## పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలి

**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి బుజేందర్**

**పాలకుర్తి మార్చి 03 (ప్రజామంటలు):** పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించడంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని ఆయన అన్నారు. చరిత్రలో పాలకుర్తికి ప్రత్యేక స్థానం ఉందని, అందుకు తగ్గట్టు అభివృద్ధి పరచడంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులు, ఇప్పుడు స్వరాష్ట్ర పాలకులు ఓకే విధానాన్ని అనుసరిస్తున్నారని విమర్శించారు. తక్షణమే పాలకుర్తిని మున్సిపాలిటీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తక్కువ జనాభా గలిగిన గ్రామాలను మున్సిపాలిటీగా ప్రకటించారని, పాలకుర్తి పై మాత్రం వివక్ష చూపుతున్నారని తెలిపారు. పాలకుర్తిని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంతో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని, పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి నుండి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు జీడి సోమయ్య, అనంతోజు రజిత, దుస్స శివప్రసాద్, సారయ్య, సంపత్, సురేష్, సోమయ్య తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ భాస్కర్**

**రాయికల్ మార్చి 03 (ప్రజామంటలు):** సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్ ని పరిశీలించిపోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్హెచ్వో, రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు.అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,



పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు ఎస్సై కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ

**వేలేరు, మార్చి 03 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగకుమారి ఆధ్వర్యంలో మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా రూ.13 లక్షల వ్యయంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా డైనింగ్ హాల్ నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ యొక్క కార్యక్రమం చాలా సంతోషకరమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు హై స్కూల్



చైర్మన్ సూత్రపు తిరుమల, ఏఈ రూపా, అయితే శేఖర్, నిరంజన్, కుమార్, అంకుషావలి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదలను నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

**గొల్లపల్లి మార్చ్ 03 (ప్రజామంటలు):** గ్యాస్ సిలిండర్ ధరను అమాంతం పెంచి సామాన్యుడు నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గొల్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శుక్రవారం ధర్నా నిర్వహించారు. జగిత్యాల- ధర్మారం ప్రధాన రహదారిపై స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలం నలుముల నుంచి పెద్ద ఎత్తున తల్లి వచ్చిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్



మండల శాఖ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాచి గ్యాస్ సిలిండర్ను ప్రదర్శిస్తూ ఆందోళన నిర్వహించారు ఐటి మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇచ్చిన ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున ఆందొలన నిర్వహించి కేంద్రం ప్రభుత్వం నిరసన తెలిపారు. రోడ్డుపై ధర్నా రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు రాకపోకలు అంతరాయం ఏర్పడ్డాయి. ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ సందర్భంగా పీఎం నరేంద్ర మోడీకి సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెంచిన ధరలు తగ్గించాలని లేనిలో నరేంద్ర మోడీ సర్కార్ దించడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య వైస్ ఎంపీపీ సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్, ఎఎంసి చైర్మన్ హోన్మండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి మాజీ చైర్మన్ లింగారెడ్డి, ఉపసర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు జలంధర్, ఎంపీటీసీలు, సర్పంచులు బీఆర్ఎస్ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ సామాన్యుడి పాలిట గుదిబండ

**ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్**

**జగిత్యాల మార్చి 03 (ప్రజామంటలు):** వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిన బిజెపి కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ చైర్మెన్ చంద్రశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. నిత్యావసర ధరలు,పెట్రోల్, డీజిల్ పెంచడంతో ఇది వరకే సతమతం అవుతున్న పేద ప్రజలపై వంట గ్యాస్ ధరలు పెంచి మరింత భారం మోపింది కేంద్ర ప్రభుత్వం.

కాంగ్రెస్ పార్టీ హయాంలో సిలిండర్ ధర 50 రూపాయలు పెంచినపుడు రోడ్డెక్కి ధర్నా చేసిన ప్రస్తుత కేంద్ర మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ ఇప్పుడు 750 రూ. పెంచినందుకు మహిళలు ఆందోళన చేస్తుంటే ఎక్కడున్నారు? మోదీ అసమర్థ పాలనలో తిరిగి కట్టెల పొయ్యిలపై వండుకునే రోజులు రానున్నాయన్నారు. తన మిత్రుడు గౌతమ్ అదానీ నష్టపోయిన కోట్లాది డాలర్ల అవినీతి సొమ్మును మోదీ సామాన్య ప్రజల నుంచి ఈ విధంగా రికవరీ చేస్తాడని, సామాన్య, పేద ప్రజలను దోచి, రక్తం పిండి, ధనికులకు పెట్టే గజ దొంగలు కేంద్రంలోని బీజేపీ నేతలు అని అన్నారు. గత 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు మోదీ హయాంలో 1155 రూపాయలకు చేరిందంటే.. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం తేటతెల్లమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పీటీసీ మహేష్,ఇంఛార్జి ఎంపీపీ రాజేంద్ర



ప్రసాద్, ఆర్ఎంసి ఛైర్మెన్ నక్క రాధరవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ మహిళ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు

**దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం: రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి**

**చిల్పూర్ మార్చి 03 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి కళ్యాణం కి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరియు జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ & బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి .

ఈ సంధర్భంగా మాట్లాడుతూ.... సీఎం కేసిఆర్ తెలంగాణలోని దేవాలయాలు అన్నీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయి. గుడులన్నింటికి పూర్వ వైభవం తెస్తున్నారు. శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం అత్యంత గొప్పగా జరిగిందని తెలిపారు. మీ అందరికీ ఈ పర్వదిన శుభాకాంక్షలు. స్వామి వారి కృపా కటాక్షాలు అందరి పైనా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం కెసిఆర్ పరిపాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, శాంతి సౌఖ్యాలతో హాయిగా ఉండాలని, కేసిఆర్ పరిపాలన సుదీర్ఘంగా సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి సరిత బాలరాజు, స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్, ఈఓ, దేవస్థాన డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రతినిధులు,



ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం చిల్పూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద 5 లక్షల జెడ్పీ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం కులస్తులతో కలిసి ప్రారంభించారు.

## దళిత బహుజనుల హక్కుల సాధనే లక్ష్యం

**ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్**

**జగిత్యాల మార్చి 03 (ప్రజా మంటలు):** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రజలను చైతన్య పరిచేందుకు దళిత బహుజన హక్కుల సాధనే లక్ష్యంగా మార్చి 25 న పెగడపల్లి మండల కేంద్రం లో జగిత్యాల జిల్లా స్థాయి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ చెప్పారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఎవైఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రవేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తు రాజ్యాంగాన్ని ముట్టుకోకుండానే సములంగా మార్చే విదనాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తూదని పేట భాస్కర్ ఆరోపించారు. దేశంలోని అన్ని మత గ్రంథాలకు మూలవిరాట్ లాంటి భారత రాజ్యాంగం ఉన్నతమైనదని దాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ఈ దేశంలో జీవిస్తున్న ప్రతి పౌరుడిపై వుందని అందుకే ఈ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

ఈ సభకు అన్ని కుల, ప్రజాసంఘాల నాయకులతో పాటు రైతులు, మహిళలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేట భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో



జగిత్యాల టిఎవైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజయ్య, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్, మేడిపల్లి మండల అధ్యక్షులు బంగారు దీపక్, కోరుట్ల మండల టౌన్ అధ్యక్షులు జాగర్ల రాజయ్య, శనిగారపు రాజేష్, గొల్లపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్తూరి రాజేశం, చెవులమద్ది సంతోష్, రెడపాక ఇంద్రన్న, నాయకులు నక్క గంగారాం, సిద్దెంకి అదామ్ తదితరులు పాల్గొన్నారు.




## తొలిదశలోనే వినికిడి సమస్యలు గుర్తించాలి

**ఈ.ఎన్.టీ. డా. శోభన్ బాబు**

**25 మంది చిన్నారులకు ఉచితంగా హియరింగ్ ఏయిడ్ మెషిన్ల పంపిణీ**

**సికింద్రాబాద్, మార్చి 03 (ప్రజామంటలు):** చిన్న వయస్సులో తొలిదశలోనే వినికిడి సమస్యలను గుర్తించినట్లయితే దానికి ట్రీట్మెంట్ చేయడం సులభంగా ఉండటంతో పాటు త్వరగా వినికిడి లోపం నయమవుతుందని, గాంధీ ఆసుపత్రి ఈ.ఎన్.టీ. వైద్య విభాగం హెచ్.ఓ.డీ డాక్టర్ ఏ. శోభన్ బాబు అన్నారు. వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్ని బిల్డింగ్ లో మీనాక్షి వెంకటరామన్ ఫౌండేషన్ (ఎం.వీ.ఎఫ్) ఆధ్వర్యంలో 25 మంది నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు డిజిటల్ వినికిడి యంత్రాలను ఉచితంగా అందచేశారు. చెవిడి, మూగ రెండు వేర్వేరు సమస్యలుగా గుర్తించాలని అన్నారు. చెవిలో సమస్య ఉంటే ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు తాము 600 మందికి సర్జరీలు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఈ ఆపరేషన్లను గాంధీలో ఉచితంగా చేస్తున్నామన్నారు. మీనాక్షి వెంకట రామన్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సేతురామన్ మాట్లాడుతూ..దేశ జనాభాలో 2 శాతం చిన్నారులు, 50 శాతం వృద్దులు వినికిడి సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వినికిడి సమస్యలున్నవారిని ఆదుకునేందుకు తాము 2013 నుంచి గాంధీ దవాఖాన, సుల్తాన్ బజార్, నీలోఫర్, పెట్లబుర్జు ప్రభుత్వ ప్రసూతి దవాఖానలతో పాటు రాణిగంజ్, భోలక్ పూర్, పాన్ బజార్, సీతాఫల్ మండి లోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో శిశువులకు ఉచితంగా వినికిడి సమస్యలను గుర్తించే కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు తాము 1.8 లక్షల మంది చిన్నారులకు స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో హియరింగ్ మిషిన్ల డోనర్ గౌర శ్రీనివాస్, రత్నశెట్టి, గాంధీ అలుమ్ని సంఘ ప్రెసిడెంట్ డా. జీ.ఆర్. లింగమూర్తి, ట్రస్ట్ డైరెక్టర్ డా. రంగనాథన్, మురళీ నటరాజన్, వైద్యులు, ఆడియోలాజిస్టు పాల్గొన్నారు.

## చిన్నారులకు వరం కాక్లియర్ ఇంప్లాంట్

**నెక్లెస్ రోడ్ లో వాక్-ఏ-థాన్**

**వరల్డ్ హియరింగ్ డే**

**సికింద్రాబాద్ మార్చి03 (ప్రజామంటలు):** వరల్డ్ హియరింగ్ డే సందర్భంగా కోఠి ఈఎన్టీ హాస్పిటల్, గాంధీ ఈఎన్టీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ పీపుల్ ప్లాజా నుంచి జలవిహార్ వరకు శుక్రవారం వాక్-ఏ-థాన్ నిర్వహించారు. ఈ వాక్ లో వైద్య నిపుణులు, ఈ.ఎన్.టీ స్పెషాలిస్టులు,



స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గాంధీ ఈ.ఎన్.టీ. డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డీ. డాక్టర్ శోభన్ బాబు మాట్లాడుతూ.... పుట్టుకతో వినికిడి సమస్య కలిగిన చిన్నారులకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గాంధీ ఆసుపత్రిలో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చేస్తున్నామని, ఈ ఆపరేషన్ బయట ఆసుపత్రుల్లో రూ.15 లక్షల ఖర్చు అవుతుందన్నారు. కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, ఈ.ఎన్.టీ హెచ్.ఓ.డీ డా. శోభన్ బాబు, కోఠి ఈ.ఎన్.టీ. సూపరింటెండెంట్ డా. శంకర్, డా. ద్వారకానాథ్, ఓటోలరింగోలాజిస్ట్ అసోసియేషన్, కాక్లియర్ ఇంప్లాంట్ గ్రూప్ ఇండియా సభ్యులు జె.జె. రావు, డా. సాయికుమార్, డా. రణబీర్సింగ్, డా. మౌనిక, డా.రమణ, డా.భూపేందర్ రాథోడ్, ఆడియోలాజిస్ట్, స్పీచ్, లాంగ్వేజ్, పాథోలాజిస్ట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బిజెపి నిరసన ప్రదర్శన

**హుజురాబాద్ మార్చి 03 (ప్రజా మంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ధరించి ప్రదర్శన



జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గృహ విద్యుత్ వినియోగదారుల నుండి ముందస్తు వినియోగ డిపాజిట్ (అడ్వాన్స్ కన్జమ్షన్ డిపాజిట్ ) బిల్లుల పేరిట ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ వినియోగదారుల నుండి బిల్లులు వసూలు చేస్తుందని అన్నారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు, ఆర్టీసీ బస్ చార్జీలు పెంపు, పెట్రోల్, డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్ చాలని కోరారు. అడ్డగోలు చార్జీల పెంపుతో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు జీవించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కరెంటు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్, డీజిల్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇంటి పన్ను, మద్యం ధరల పెంపు ఇలా ఏ ఒక్క రంగాన్ని కూడా వదిలిపెట్టకుండా కెసిఆర్ సర్కార్ విపరీతంగా ధరలను పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్ మాడ గౌతమ్ రెడ్డి, నల్ల సుమన్, నాంపల్లి సుమన్, తూర్పాటి రాజు, రావుల వేణు, కొలిపాక శ్రీనివాస, మోడెపు వినయ్, సబ్బని రమేష్, యాళ్ల సంజీవరెడ్డి, సంజీవ్, సంపత్ మనోజ్, చైతన్య రెడ్డి, వొడ్నాల చంద్రిక, బిఆర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, సందీప్, కుమార్, రాజేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5న పెంబర్తిలో స్త్రీ శక్తి పురస్కారాలు 2023 ప్రధానోత్సవం

**కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**

**జనగామ మార్చి 03 (ప్రజామంటలు):** అభినందన సోషల్ సర్వీసు సొసైటీ, జనగామ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని



ఈనెల5న జనగామ జిల్లా పెంబర్తి లో స్త్రీ శక్తి పురస్కారాలు 2023 ప్రదానోత్సవం, కవి సమ్మేళనం కార్యక్రమం పోస్టర్ శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమానికి మహాత్మ జ్యోతిబా సావిత్రిబాయి పూలే గురుకుల విద్యాలయం, ప్రిన్సిపల్ ఎం.అనిత అధ్యక్షత వహిస్తారు. ప్రముఖ కవయిత్రి డాక్టర్ కందాళ శోభారాణి స్మారక అవార్డు జి. కళావతి,ప్రముఖ రచయిత్రి బైరి ఇందిర స్మారక అవార్డు కోక్కొండ జగదీశ్వరికి అందజేస్తారు. భద్రతారంగం నుండి జనగామ పిఎస్, కానిస్టేబుల్ ఎస్. రాజకుమారి, క్రీడా రంగం కొదిరిపాక సంగీత మాధురి, విద్యా రంగం దడిగే మహేశ్వరి, కళా రంగం తాళ్లపల్లి శ్రీవాణి, ప్రజా సేవ జక్కుల అనిత, మహిళా సేవా సంఘాలు పల్లెర్ల లలిత, ఎస్.హెచ్.జి. బేతి వాణి, సాంకేతిక రంగం కే .దీప్తి రమేష్ లకు స్త్రీ శక్తి పురస్కారాలు అందుకుంటారు. కవయిత్రి కొట్టే శ్రీలత నిర్వహణలో కవి సమ్మేళనం జరుగుతుంది. కార్యక్రమం విజయవంతం చేయాలని కవయిత్రి బుదారపు లావణ్య, దిగోజు లక్ష్మి కోరారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అభినందన సోషల్ సర్వీసు సోసైటీ అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, జి. వై. గిరి పౌండేషన్, చైర్మన్ జి. కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, దిగోజు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఆస్కార్ లెవల్‌కు రాజమౌళి ప్రతిభ

## మహేశ్‌తో సినిమాపై ఇక మరింత ఫోకస్

ఆస్కార్‌కి అడుగు దూరంలో ఉన్న ఆర్.ఆర్.ఆర్ సినిమా డైరెక్టర్‌గా రాజమౌళి పేరు ప్రపంచమంతా మారుమోగుతుంది. తెలుగు సినిమాకు అదే మన ఇండియన్ సినిమాకు ఈ రేంజ్ రెస్పాన్స్ ఆస్కార్ దాకా వెళ్లడం అన్నది ఒక కల నిజం అవుతుంది అన్నట్టు ఉంది. నాటు నాటు సాంగ్ కు ఆస్కార్ నామినేషన్ రాగా అప్పటి నుంచి సినిమాను నెక్స్ట్ లెవెల్ లో ప్రమోట్ చేస్తూ వచ్చారు. అందుకే తన తదుపరి చిత్రాన్ని రాజమౌళి మహేష్‌తో చేస్తున్నాడు. ఆ సినిమాను హాలీవుడ్ రేంజ్ కి తగినట్టుగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది.

ఆర్.ఆర్.ఆర్ ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తోనే ఈ రేంజ్ రెస్పాన్స్ తెచ్చుకోగా తర్వాత చేస్తున్న మహేష్ సినిమాను ఇంగ్లీష్‌లో కూడా తీసే ప్లాన్ చేస్తున్నారట. ఆర్.ఆర్.ఆర్ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చూసి జక్కన్న తన ఎలాన్ చేసినట్టు చెబుతున్నారు. మహేష్ సినిమాను ఇండియన్ భాషలతో పాటుగా ఇంగ్లీష్ లో కూడా తెరకెక్కిస్తారని తెలుస్తుంది. సో తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషల్లో మహేష్ సినిమా తెరకెక్కుతుంది. అదే జరిగితే తెలుగు సినిమా నుంచి డైరెక్టర్ పాన్ వరల్డ్ సినిమాకు మహేష్ షిఫ్ట్ అయినట్టే లెక్క. ఆర్.ఆర్.ఆర్ తో తన మీద మరింత బాధ్యత పెరిగిన విషయాన్ని గుర్తించిన రాజమౌళి మహేష్ సినిమాను అందుకు తగినట్టుగానే రూపొందించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. అంతేకాదు ఈ సినిమాకు కొంతమంది హాలీవుడ్ టెక్నీషియన్స్ పనిచేస్తారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే సినిమా కథ లైన్ రెడీ అవగా ఫుల్ స్క్రిప్ట్ ని సిద్ధం చేసే పనిలో విజయేంద్ర ప్రసాద్ ఉన్నట్టు తెలుస్తుంది. మహేష్‌తో రాజమౌళి చేసేది హాలీవుడ్ సినిమా అని ఫిక్స్ అవ్వొచ్చు. ఆర్.ఆర్.ఆర్ తో సాంగ్ తోనే ఆస్కార్ కి నామినేట్ అయిన రాజమౌళి ఈసారి సినిమాను డైరెక్ట్ నామినేషన్స్ లో ఉండేలా సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా ఇండియన్ సినిమాకు ఇది గోడలెన్ పీరియడ్ అని మాత్రం చెప్పొచ్చు.







### కొమ్రంభీమ్, సీత పాత్ర నటులకు

# హెచ్‌ఎఫ్‌ఏ అవార్డులు

అంతర్జాతీయ స్థాయిలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకి అవార్డుల పంట పండుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులని గెలుచుకున్న ఆర్‌ఆర్‌ఆర్ తాజాగా హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్ అసోసియేషన్ అవార్డులని కూడా గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఏకంగా నాలుగు విభాగాలలో ఈ మూవీ హెచ్సీఏ అవార్డులని గెలుచుకుంది. ఇక స్పాట్ లైట్ అవార్డులని కూడా ఆర్‌ఆర్‌ఆర్ సినిమాకి గాను రామ్ చరణ్ కి అందించారు. ఏవో కారణాల వలన అవార్డు తీసుకోవడానికి తారక్ రాలేకపోయారని క్లారిటీ ఇచ్చారు.

దీంతో ఎన్టీఆర్ అభిమానులు కొంత శాంతించారు. ఇదిలా ఉంటే మరోసారి హాలీవుడ్ ఫిల్మ్ క్రిటిక్ అసోసియేషన్ స్పాట్ లైట్ అవార్డులపై ట్వీట్ చేసింది. కొమరం భీమ్ పాత్రకి గాను తారక్, సీత పాత్రకి గాను అలియా భట్ కి స్పాట్ లైట్ అవార్డులు ప్రధానం చేస్తున్నామని తెలిపారు. వీటిని వచ్చే వారం నేరుగా ఎన్టీఆర్ అలియా భట్ కి పంపించబోతున్నట్లు చెప్పారు.

ఆ అవార్డులకి సంబందించిన ఫోటోలని కూడా ట్విట్టర్ లో షేర్ చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రామ్ చరణ్ పై విమర్శలు చేసిన అందరికి కూడా హెచ్సీఏ ఎలా ట్వీట్ లతో ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది అనే మాట ఇప్పుడు వినిపిస్తుంది. అయితే హెచ్సీఏ పెట్టిన ట్వీట్ క్రింద మెగా అభిమానులు వరుసగా కామెంట్స్ పెట్టి ట్రోల్ చేస్తూ ఉండటం గమనార్హం.



# ఫైటర్ పైలట్‌గా వరుణ్ తేజ్

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం వార్ డ్రామా నేపథ్యంలో చేస్తున్న చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటిస్తున్నాడు. కాగా ఈ ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనేది క్లారిటీ ఇచ్చారు మేకర్స్. మాజీ మిస్ యూనివర్స్ మానుషి ఛిల్లార్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ విషయాన్ని స్పెషల్ లుక్ ద్వారా తెలియజేశారు మేకర్స్. యదార్థ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కు నివాళులర్పిస్తూ తెరకెక్కిస్తున్నారు.

ఇందులో మానుషి ఛిల్లార్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది. తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తున్న చిత్రానికి సంబంధించి మేకర్స్ ఇప్పటికే పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. సోనీ పిక్చర్స్-రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుణ్ తేజ్ ఇప్పటికే గాండివధారి అర్జున సినిమాలో కూడా నటిస్తున్నాడు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన గాండివధారి అర్జున మోషన్ పోస్టర్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

# టాలీవుడ్‌లో రీ రిలీజ్ ట్రెండ్

### గ్యాంగ్ లీడర్..సింహాల విడుదలకు రెడీ



టాలీవుడ్‌లో కొన్నాళ్లుగా రీ రిలీజ్ ట్రెండ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా.. ఈ స్టార్ హీరో కెరీర్‌లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఘరానా మొగుడు రీ రిలీజ్ చేశారు. చిరంజీవి మరో హిట్ గ్యాంగ్ లీడర్ కూడా రీ రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే ఇక ఈ సారి మరో స్టార్ హీరో బాలకృష్ణ వంతు వచ్చేసింది. బాలకృష్ణ నటించిన చెన్నకేశవ రెడ్డి ఇప్పటికే మరోసారి థియేటర్లలో సందడి చేసింది. ఇక తాజాగా పక్కా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనును పరిచయం చేసిన చిత్రం సింహా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. బాలకృష్ణ-బోయపాటి కాంబో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించింది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన సింహా కూడా రీరిలీజ్‌కు రెడీ అయింది. మార్చి 11న థియేటర్లలో సింహాతో మరోసారి గర్జించేందుకు రెడీ అవుతున్నాడు బాలకృష్ణ. ఈ చిత్రంలో స్నేహా ఉల్లాల్, నయనతార, నమిత ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటించారు. 2010లో టాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాల్లో టాప్‌లో నిలిచింది సింహా. ఈ చిత్రంలో వేణు మాధవ్, కేఆర్ విజయ, చలపతి రావు కీలక పాత్రల్లో నటించారు. సింహా చిత్రానికి దివంగత మ్యూజిక్ డైరెక్టర్ చక్రి సంగీతం అందించారు. సింహా పాటలన్నీ ఆల్‌టైమ్ ఫేవరేట్ హిట్స్ గా నిలిచాయి. ఈ చిత్రాన్ని పరుచూరి కిరీటి నిర్మించారు. బాలకృష్ణ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్‌బీకే 108లో నటిస్తున్నాడు.్గన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీలీల కీలక పాత్రలో నటిస్తోంది. షూటింగ్‌కు సంబం ధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది.



# పవన్‌తో హరీష్ శంకర్ సినిమా

బాలీవుడ్ క్రేజీ డైరెక్టర్స్‌లో హరీష్ శంకర్ ఒకరు. షాక్ తో డైరెక్టర్ గా మొదలైన ఆయన కెరీర్ మొదటి సినిమా తప్ప మిగతా అన్ని సినిమాలు సక్సెస్ అయ్యాయి. అందుకే హరీష్ శంకర్ డైరెక్షన్ లో సినిమా అంటే మినిమం గ్యారెంటీ హిట్ అనే నమ్మకం ప్రేక్షకుల్లో కూడా ఉంది. అయితే ఈ డైరెక్టర్ సినిమాల విషయంలో చాలా లేట్ చేస్తాడు అన్న టాక్ కూడా ఉంది. తన చివరి సినిమా గద్దలకొండ గణెళిష్ 2019లో వచ్చింది. అంటే తన నెక్స్ట్ సినిమా కోసం నాలుగు ఐదేళ్లు గ్యాప్ తీసుకున్నాడు. ఇది తన వల్ల వచ్చిందా లేక కాంబినేషన్ సెట్ అవక తీసుకున్నాడా అన్నది పక్కన పెడితే లేటెస్ట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా ముహూర్తం పెట్టుకున్నాడు హరీష్ శంకర్. ఈ కాంబో సినిమా ఏడాది క్రితమే ఎనౌన్స్ మెంట్ వచ్చినా ఇప్పటికీ సెట్స్ మీదకు వెళ్లకపోవడం విశేషం. ఇదిలా ఉంటే హరీష్ శంకర్ కేవలం పవన్ తో సినిమా తీయడానికి ఇన్నేళ్ల టైం వేస్ట్ చేసుకున్నాడా అన్న టాక్ బలంగా వినిపిస్తోంది.



అతనికి హీరో అంటే పవన్ ఒక్కడేనా.. వేరే హీరోలతో సినిమా చేయడా అంటే ఎందుకు చేయడం అతని మొదటి రెండు సినిమాలు మాస్ మహరాజ్ రవితేజతో చేశాడు.. ఆ తర్వాత సాయి ధరం తేజ్ అల్లు అర్జున్ ఎన్.టి.ఆర్ లతో చేశాడు కదా అంటున్నారు. మరి పవన్ సినిమా లేట్ అవుతుంది అనుకున్నప్పుడు మరో హీరో సినిమా చేస్తే బాగుండేది కదా అని కొందరి అభిప్రాయం. టాలెంట్ ఉన్న డైరెక్టర్ ఇలా నాలుగు ఐదేళ్లకు ఒక సినిమా చేస్తే అతని ఖాతాలో హిట్ సినిమా ఉండొచ్చేమో కానీ కెరీర్ పరంగా అతనికి ఏమాత్రం జోష్ ఉండదు. కేవలం పవన్ లేదా ఇతర స్టార్స్ తోనే సినిమాలు అన్న పంథా కాకుండా యువ హీరోలతో కూడా సినిమాలు చేస్తే బెటర్ అన్న వాదన వినిపిస్తోంది.ప్రస్తుతం హరీష్ శంకర్ పవన్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది పూర్తవుతుందా లేదా నెక్స్ట్ ఇయర్ దాకా వెళ్తుందా అన్నది కూడా క్లారిటీ లేదు.

### బిగ్ బాస్ టు

# ఆస్కార్.. అతనొక్కడే..!



బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 విన్నర్ గా నిలిచిన రాహుల్ సిప్లిగంజ్ తన సింగింగ్ టాలెంట్ తో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తున్నాడు. సాధారణంగా బిగ్ బాస్ లో ఛాన్స్ వచ్చినా.. బిగ్ బాస్ టైటిల్ విన్ అయినా ఏదో అద్భుతం జరిగిపోతుందని అందరు అనుకుంటారు. కానీ బిగ్ బాస్ సీజన్ 1 నుంచి సీజన్ 6 వరకు విన్ అయిన వారిలో అంత గొప్ప లైఫ్ ఛేంజ్ అద్భుతాలు ఏమి జరగలేదు. సీజన్ 1 శివబాలాజి సీజన్ 2 కౌశల్ అవుట్ ఆఫ్ ది ట్రాక్ అన్నట్టుగా వెళ్లిపోగా.. సీజన్ 4 విన్నర్ అభిజిత్ ఎక్కడ ఉన్నాడో కూడా తెలియదు. ఇక సీజన్ 5 విన్నర్ సన్నీ ఒక్కడే కాస్త సినిమాలంటూ సందడి చేస్తున్నాడు. సీజన్ 6 విన్నర్ రేవంత్ కూడా ఏడాది అవుతున్నా పెద్ద అవకాశాలు కూడా అందుకోలేదు. ఒక్క సీజన్ 3 విన్ అయిన రాహుల్ ఒక్కడే ఆఫ్టర్ విన్నింగ్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ముందుకు దూసుకెళ్తున్నాడు. సింగర్ గా సినిమాల్లో తన గాత్ర మాధుర్యాన్ని వినిపిస్తూనే మరోపక్క ఓన్ కంపోజిషన్ లో సొంతంగా ప్రైవేట్ సాంగ్స్ చేస్తున్నాడు. రాహుల్ కి సెపరేట్ గుర్తింపు తెచ్చింది కూడా ఈ ప్రైవేట్ సాంగ్స్ అని చెప్పొచ్చు.

బిగ్ బాస్ విన్నర్ అయ్యి ఆ తర్వాత కెరీర్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం రాహుల్ సిప్లిగంజ్ మాత్రమే. ఇప్పుడు ఏకంగా ఆస్కార్ వేదిక మీద కూడా తన పాట వినిపించే రేంజ్ కి వెళ్లాడు. ఆస్కార్ బరిలో ఆర్.ఆర్.ఆర్ నుంచి వచ్చిన నాటు నాటు సాంగ్ నిలవగా అకాడమీ వార్డ్ వేడుకల్లో ఆ సాంగ్ ని లైవ్ పర్ఫార్మ్ చేసేందుకు నాటు నాటు సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్ కాల భైరవ లకు ఆస్కార్ నుంచి పిలుపు వచ్చింది. ఆస్కార్ వేదిక మీద లైవ్ పర్ఫార్మ్ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. సింగర్ కి అంతకన్నా గొప్ప అచీవ్ మెంట్ ఏది ఉండదు. ఇక ఆ సాంగ్ కి అవార్డు కూడా వచ్చేస్తే మాత్రం 100 ఏళ్ల ఇండియన్ సినిమా కల నెరవేరినట్లు అవుతుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com